


# మనం

చిత్తూరు | తిరుపతి

మంగళవారం 3 మార్చి 2026

6 పేజీలు





# యాంటీ టెర్రరిస్ట్ మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ నిర్వహణ

- ఈ నెల 03 నుండి 05 వ తేదీ వరకు తిరుమల తిరుపతి లో ఎన్.ఎస్.జి. బృందం ద్వారా యాంటీ టెర్రరిస్ట్ మాక్ డ్రిల్ నిర్వహణ.
- మాక్ డ్రిల్ లో పాల్గొంటున్న ప్రతి శాఖ ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలి. : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్
- ఆక్టోపస్ దళాలు, ఎన్ ఎస్ జి బృందాల సమన్వయంతో యాంటీ టెర్రరిస్ట్ మాక్ డ్రిల్ నిర్వహణ
- అత్యవసర పరిస్థితులను వాస్తవంగా భావించి ప్రతి చర్యలు చేపట్టాలి: :జిల్లా ఎస్.పి. ఎల్. సుబ్బారాయుడు






తిరుపతి, మార్చి 2,మనం న్యూస్: జిల్లాలో భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయడం, అత్యవసర పరిస్థితుల్లో సమన్వయాన్ని పెంపొందించడం లక్ష్యంగా నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ ఎస్ జీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న యాంటీ టెర్రరిస్ట్ మాక్ ఎక్సర్సైజ్ సందర్భంగా జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, టీటీడీ సీవీఎస్ వో మురళీకృష్ణ, ఎన్ ఎస్ జి మేజర్ సంతోష్ రెడ్డి, పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, రవాణా మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్ .ఎస్ .జీ. బృందం నిర్వహించనున్న మాక్ డ్రిల్స్, సెక్యూరిటీ రిహార్సల్స్, అత్యవసర ప్రతిస్పందన చర్యలపై సమగ్ర చర్చ నిర్వహించారు. ముఖ్యంగా భారీ జనసమ్మర్ధం ఉండే ప్రాంతాలు, ముఖ్య ఆధ్యాత్మిక మరియు ప్రభుత్వ సంస్థల వద్ద భద్రతా ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థ, కమ్యూనికేషన్ సమన్వయం, అత్యవసర వైద్య సహాయం వంటి అంశాలపై దృష్టి సారించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ యాంటీ టెర్రరిస్ట్ ఎక్సర్సైజ్ మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర సమయంలో వివిధ శాఖల మధ్య సమన్వయంతో వేగవంతంగా, సమర్ధవంతంగా చేపట్టవలసిన చర్యల పై అవగాహన పెరుగుతుందన్నారు. మార్చి 03న తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్ద, 04 మరియు 05 వ తేదీలలో తిరుమల శ్రీ పద్మావతి అతిథి గృహం, శ్రీవారి ఆలయం వద్ద మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మెరుగైన భద్రతా ప్రమాణాల నిర్వహణలో భాగంగా నిర్వహించే ఈ కార్యక్రమం పట్ల ప్రజలు భయభ్రాంతులకు గురి కావలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, ఆక్టోపస్ దళాలు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య బృందం, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ, రవాణా శాఖ, ఎయిర్పోర్టు సిబ్బంది తదితరులు పాల్గొంటున్నారని, మాక్ డ్రిల్ లో పాల్గొంటున్న ప్రతి శాఖ ముందస్తు ప్రణాళికతో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ మాక్ డ్రిల్ కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని, మాక్ డ్రిల్ లో పాల్గొంటున్న ప్రతి శాఖ సిబ్బంది పరిస్థితిని వాస్తవంగా భావించి ప్రతిచర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర పరిస్థితికి సంబంధించి పోలీస్ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ కు ప్రాథమికంగా సమాచారం అందించడం జరుగుతుందని, అనంతరం భద్రతా చర్యల్లో పాల్గొనే శాఖలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో లోకల్ పోలీస్ తో పాటు ఆక్టోపస్ భద్రతా దళాలు పాల్గొననున్నాయన్నారు. ఎన్.ఎస్.జి. కమాండో ఆపరేషన్ చేపట్టడం జరుగుతుందన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పూర్తి కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు తిరుమల శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ ల వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నియమ నిబంధనలకు అనుగుణంగా మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, లోకల్ పోలీస్ తో పాటు టిటిడి విజిలెన్స్ వింగ్, ఎన్.ఎస్.జి. బృందం సమన్వయంతో కమాండో ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని, సిసి కెమెరాలు, అవకాశం ఉన్న చోట డ్రోన్ లను ఉపయోగించడం జరుగుతుందన్నారు.

టీటీడీ సీవీఎస్ వో మురళీకృష్ణ మాట్లాడుతూ, దేవస్థానాల భద్రత అత్యంత ప్రాధాన్యమైనదని, ఎన్ .ఎస్ .జీ. సూచనల మేరకు సీసీటీవీ నిఘా, యాక్సెస్ కంట్రోల్, సిబ్బంది శిక్షణ వంటి అంశాలను బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ యాంటీ టెర్రరిస్ట్ ఎక్సర్సైజ్ మాక్ డ్రిల్ ద్వారా భద్రతా వ్యవస్థల సామర్థ్యాన్ని పరీక్షించి, లోపాలను గుర్తించి, సమర్థవంతమైన చర్యలు చేపట్టడం లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది కేవలం భద్రతా సాధన కార్యక్రమమని స్పష్టం చేశారు.ఈ మాక్ డ్రిల్ ఎక్సర్సైజ్ జరుగు సమయములో ఎవరు కూడా వీడియో లు, ఫోటో లు తీయవద్దని, ఒకవేళ ఎవరైనా వాటిని తీసి, సామాజిక మాధ్యమాల్లో పెడితే, ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే అవకాశముందని, అందువలన అటువంటివి ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, ఎన్.ఎస్.జి. మేజర్ విజేందర్ సింగ్, రీజనల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ వెంకటరాముడు, డిటిసి మురళి మోహన్, ఆర్ టి సి అధికారి విశ్వనాథ్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య, జిల్లా వైద్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్, టీటీడీ, రెవెన్యూ, సి ఐ ఎస్ ఎఫ్ ఎయిర్పోర్ట్ అథారిటీ అధికారులు, ఆక్టోపస్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబు ప్రమాణ స్వీకారం

- - కార్యకర్తల జనసంద్రమైన మదనపల్లె!
- కార్యకర్తలే నా బలం.. మీ నమ్మకమే నా ఊపిరి!
- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తాం
- సుగవాసి ప్రసాద్ బాబు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు...





మదనపల్లి, మార్చి 02,మనం న్యూస్.రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మదనపల్లి పట్టణంలోని రామ తులసి కన్వెన్షన్ నందు సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. రాజంపేట పార్లమెంట్ నూతన అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబు గారితో పాటు నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏడు నియోజకవర్గాల నుండి సుమారు 10 వేల మందికి పైగా కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, షాజహాన్ బాషా, రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి, ఇన్చార్జిలు రూపానంద రెడ్డి, జగన్మోహన్ రాజు, చల్లా బాబు, కార్పొరేషన్ ఛైర్మెన్లు, డైరెక్టర్లు, రాష్ట్ర స్థాయి నాయకులు, టిడిపి సీనియర్ మహిళలు, తదితరులు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన చంద్రబాబు నాయుడు గారికి, లోకేష్ బాబు గారికి, పల్లా శ్రీనివాసరావు గారికి ధన్యవాదాలు తెలిపారు. "నాయకులకు, కార్యకర్తలకు మధ్య సమన్వయకర్తగా ఉంటూ, ప్రతి కార్యకర్తకు అండగా నిలబడతాను. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ జెండా ఎగురవేస్తాం. ఎమ్మెల్యేలు, ఇన్చార్జిల సమన్వయంతో కలిసి పనిచేస్తామని తెలిపారు, 2029 ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ స్థానాలతో పాటు పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకోవడమే మా లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి నన్ను ఆశీర్వదించిన నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు

# కూటమి పార్టీ నేడు అధికారంలో ఉందంటే కార్యకర్తల కష్టమే

- తెలుగుదేశం పార్టీకు పాలకొండ రాయుడు కుటుంబం చేసిన సేవలు మరువలేనివి
- నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



మదనపల్లి, మార్చి 2మనం న్యూస్ :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందంటే కేవలం క్రమశిక్షణ కలిగిన కార్య కర్తలు కష్టాలను భరించి, అవమానాలను అధిగమించి, అధికారం కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి పట్టు కొమ్మలుగా ఎదురొడ్డి నిలబడడంతోనే మనం ఈ స్థాయిలో ఉండగలిగామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలోని రామ తులసి కళ్యాణ మండపంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సుగవాసి ప్రసాద్ బాబు, ప్రధాన కార్యదర్శి గా పఠాన్ ఖాదర్ ఖాన్ తో పాటు రాజంపేట పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, షాజహాన్ బాషా, రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి, ఇన్చార్జిలు రూపానంద రెడ్డి, జగన్మోహన్ రాజు, చల్లా బాబు, కార్పొరేషన్ ఛైర్మెన్లు, డైరెక్టర్లు, రాష్ట్ర స్థాయి నాయకులు, టిడిపి సీనియర్ మహిళలు, తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపన నుండి స్వర్గీయ సుగవాసి పాలకొండ రాయుడు టీడీపీ కు చేదోడు వాదోడుగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎంపీగా గెలుపొంది పార్టీ పేరు, ప్రతిష్టలు నిలబెట్టి బలమైన నాయకుడిగా పేరు పొందారని,స్వర్గీయ సుగవాసి పాలకొండ రాయుడు కుటుంబాన్ని గుర్తించి సుగవాసి ప్రసాద్ బాబును రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా ప్రకటించడం హర్షనీయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో పోరాటాలు చేసాం, అవమానాలు భరించాం, కేసులు పెట్టించుకున్నాము భయపడకుండా పార్టీ ప్రతిష్టతను పెంచి అధికారంలోకి తెచ్చుకున్నాము ఇది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన గుర్తు చేశారు.తెలుగుదేశం పార్టీ కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాజంపేట పార్లమెంట్ పరిధిలో ప్రజల్లోకి తీసుకుపోతూ, ప్రజలకు వివరిస్తూ,పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఎమ్మెల్యే మరోసారి గెలుపొంది సత్తా చూపించాలన్నదే మన కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాజంపేట పార్లమెంట్ పరిధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అనుబంధ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నేడు శ్రీవారి ఆలయం మూత చంద్రగ్రహణం ఎఫెక్ట్

తిరుమల, మార్చి 02,మనం న్యూస్:చంద్రగ్రహణం కారణంగా మంగళవారం తిరుమల శ్రీవారి ఆలయ తలుపులను సుమారు పదిన్నర గంటల పాటు మూసివేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది. గ్రహణ ప్రభావం దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు స్వామివారి దర్శనాలు నిలిపివేయనున్నారు.ఈ క్రమంలో రేపు నిర్వహించాల్సిన వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవలు మరియు ప్రత్యేక ప్రవేశ దర్శనాలను అధికారులు పూర్తిగా రద్దు చేశారు. తిరుపతిలో జారీ చేసే సర్వదర్శనం టోకెన్ల కోటాను కూడా నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేశారు.



## తిరుపతిలో వాకర్స్ ఆందోళన

తిరుపతి, మార్చి 02,మనం న్యూస్:తిరుపతి నగరంలోని అలిపిరి మార్గంలో సోమవారం ఉదయం వాకర్లు ఆందోళనకు దిగారు. కపిలతీర్థం నుంచి అలిపిరి వెళ్లే ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో తిరుమల వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సుమారు కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అలిపిరి సమీపంలోని దివ్యారామంలో ఉన్న నగరవనంలో వాకింగ్ చేసేందుకు నెలకి రూ.100 ప్రవేశ రుసుము చెల్లించాలని అటవీశాఖ అధికారులు కొత్త నిబంధన విధించారు. సోమవారం ఉదయం రుసుము చెల్లించని వారిని అధికారులు లోపలికి అనుమతించబోమని అడ్డుకోవడంతో, ఆగ్రహానికి గురైన వాకర్లు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు.డీఎఫ్ ఓకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఆందోళన కారణంగా తిరుమల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో వాహనాల్లోని భక్తులు, ప్రయాణికులు వాకర్ల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అలిపిరి సీఐ రామకిశోర్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులతో చర్చలు జరిపి వారికి నచ్చజెప్పడంతో వాకర్లు తమ నిరసనను విరమించారు.



## శ్రీవారి దర్శన క్యూలో భక్తుల డిష్యుమ్....డిష్యుమ్

- క్యూలైన్లలో భక్తులు సంయమనం పాటించాలి:టీటీడీ విజ్ఞప్తి

తిరుమల, మార్చి 02,మనం న్యూస్:తిరుమల లోని ఔటర్ రింగ్ రోడ్డులో కృష్ణ తేజ అతిథి భవనం సమీపంలోని క్యూలైన్లలో వేచి ఉండే సమయంలో ఇరువురు భక్తులు పరస్పర ఘర్షణ కు దిగిన సంఘటన సోమవారం నాడు చోటు చేసుకుంది.అక్కడ విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది శ్రీవారి సేవకులు వెంటనే అప్రమత్తం కావడంతో ఘర్షణను నిలువరించారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులు ఈ విధంగా పరస్పర ఘర్షణకు దిగడం సమంజసం కాదని, ఓర్పుతో, సహనంతో వ్యవహరిస్తూ తోటి భక్తులతో స్నేహ పూర్వకంగా ఉండాలని ,అదేవిధంగా క్యూలైన్ నియమాలను తప్పనిసరిగా పాటించి స్వామివారిని దర్శించుకోవాల్సిందిగా టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

## వేద మంత్రోచ్చారణల నడుమ పౌర్ణమి కైలాస నాధుని ఉంజల్ సేవ



శ్రీకాళహస్తి, మార్చి02,మనం న్యూస్: పౌర్ణమి పర్వదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబా సమేత వాయు లింగేశ్వర ని ఆలయ ఆవరణంలో సోమవారం సాయంత్రం సాయంత్రం 7 గంటలకు ప్రత్యేక ఉంజల్ సేవను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ దంపతులు, సభ్యులు గుర్రప్ప శెట్టి దంపతులు,రజిని,మురళి, ఆలయ సిబ్బంది మరియు స్థానిక పుర ప్రజలు పాల్గొన్నారు. పౌర్ణమి నాడు నిర్వహించిన ఈ ఉంజల్ సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దివ్యదర్శనం పొందారు.ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో నిండిపోయి, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఉంజల్ సేవ భక్తులను ఆకట్టుకుంది.

## కామ్రేడ్ కృష్ణ మృతికి "సంతాపం_రెడ్ ఫ్లాగ్ కప్పి ఘన నివాళి" అర్పించిన సిపిఎం పార్టీ నాయకత్వం!

రేణిగుంట మనం ఫిబ్రవరి 2: రేణిగుంట మండలం తిమ్మయ్య గుంట గ్రామానికి చెందిన రేణిగుంట సిపిఎం పార్టీ శాఖ సభ్యుడు కామ్రేడ్ కృష్ణ మృతి చెందాడని వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని సిపిఎం పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు సిపిఎం నాయకత్వం కలిసి తిమ్మయగుంట నివాసంలో వద్ద ఉంచిన కృష్ణ పార్థు దేహం పైన "సిపిఎం రెడ్ ఫ్లాగ్" కప్పి జోహార్లు అర్పిస్తూ.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంతాపం ప్రకటించి మౌనం పాటించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొండ్రెడ్డి హరినాథ్ మాట్లాడుతూ.. 2025 మార్చి 3తేది రాత్రి సమయంలో తన స్కూటర్లో తిరుపతి నుండి తిమ్మయ్య గుంట నివాసానికి వస్తున్న సందర్భంగా తిరుపతి డీ మార్ట్ వద్ద రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ జరిగి తలకు బలమైన గాయం కావడంతో గత కొంతకాలంగా ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ.. తిరుపతి 'మెడిగో ఆసుపత్రి' లో తలకు ఆపరేషన్ జరిగి ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారని తిరుపతి జిల్లా సిపిఎం పార్టీ తరఫున వారి కుటుంబానికి, బంధుమిత్రులకు "ప్రగాఢ సానుభూతిని సంతాపం" ద్వారా తెలియపరుస్తున్నామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..



ఆయన డివైఎ ఫ్ఐ యువజన సంఘం లో 1992లో చేరి, 1993లో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై సిపిఎం పార్టీ సభ్యత్వం తీసుకొని డివైఎఫ్ఐ యువజన సంఘం భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు. సిపిఎం పార్టీ రేణిగుంట టౌన్ శాఖ సభ్యుడిగా పనిచేశారు. శెట్టిపల్లి ఇంటి స్థలాల భూ పోరాట కమిటీ కార్యదర్శిగా నాయకత్వం బాధ్యత లు తీసుకొని అహర్నిశలు కృషిచేసి ప్రభుత్వం ద్వారా పేదలకు పట్టాలు సాధించిపెట్టారు అని అన్నారు. శెట్టిపల్లి ఇంటి స్థలాల భూ పోరాట కమిటీ అధ్యక్షుడు రాధాకృష్ణ, డివైఎఫ్ఐ నాయకుడు చినబాబు, నరేంద్ర మాట్లాడుతూ..అతను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన తన తృది శ్వాస వరకు సిపిఎం పార్టీ ఉద్యమాలు పోరాటాల్లో ముందుండి పనిచేశారని తెలిపారు. పార్టీ నేర్పిన క్రమశిక్షణ, నిబద్ధత, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రభుత్వం తోను, అధికారులతోను రాజీపడకుండా ప్రజల పక్షాన అండగా నిలబడి పోరాటాలు నడిపిన కామ్రేడ్ కృష్ణ ను కోల్పోవడం తిరుపతి జిల్లా సిపిఎం పార్టీకి తీరని లోటని తెలిపారు.

కామ్రేడ్ కృష్ణ పార్థివ్ దేహాన్ని సందర్శించి "రెడ్ ఫ్లాగ్ తో నివాళులు సంతాపం" తెలియజేసిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, అంగేరి పుల్లయ్య, సుబ్రహ్మణ్యం, చల్లా వెంకటయ్య, జయచంద్ర, వేణు, సాయి లక్ష్మి, బాలసుబ్రమణ్యం, రాధా, మల్లికార్జున్, బుజ్జి, చినబాబు, మోహన్ నాయుడు, రేణిగుంట సిపిఎం నాయకత్వం హరినాథ్, సెల్వరాజ్, వెంకటరమణ, ఈశ్వరమ్మ, సత్య శ్రీ, శివానందం, దిలీప్ భాషా, రాజశేఖర్, కరీముల్లా, భాస్కరాచారి, కుప్పస్వామి, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి, రాధాకృష్ణ, జయలక్ష్మి, మునేంద్ర తదితరులు నివాళులర్పించారు.

## చంద్రగిరి గ్రంథాలయంను ఆకస్మిక తనిఖీ...!

- ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి.



చంద్రగిరి, మార్చి 2 మనం న్యూస్ : చంద్రగిరి గ్రంథాలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం ఇందులో భాగంగా ఆయన గ్రంథాలయంలో రికార్డులు పరిశీలించి పుస్తకాలు నిర్వహణ మరియు మౌలిక సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆయన గ్రంథాలయానికి వచ్చే పాఠకులు మరియు నిరుద్యోగ యువత , సీనియర్ సిటిజన్స్ తో ముఖాముఖి చర్చించారు. గ్రంథాలయ పనితీరు ఎలా ఉంది ?సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా? కావలసిన మౌలిక వసతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠకులు మాట్లాడుతూ అన్ని వసతులు ఉన్నాయని ,సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని భవనానికి పై కప్పు పూర్తిగా పాడైందని. దానిని పూర్తిగా తొలగించి నూతనంగా నిర్మించి దానిపై మొదటి అంతస్తు నిర్మిస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని కోరారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడి వారికి కావలసిన మెటీరియల్ మరియు కాంపిటేటివ్ బుక్స్ గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. గ్రంథాలయంలో పాఠకులకు మెరుగైన సేవలు కల్పించడమే మా లక్ష్యం అభ్యర్థుల కోరిన విధంగా మరిన్ని లేటెస్ట్ కాంపిటీటివ్ బుక్స్ మరియు మ్యాగజైన్లను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తాం అలాగే గ్రంథాలయాధికారిని పాఠకుల సంఖ్యను పెంచాలని గ్రంథాలయ సెస్సు విషయమై స్థానిక అధికారులను కలవాల్లని ఆదేశించారు. పాఠకులు కోరిన పైకప్పు పునఃనిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు పులివర్తి నాని గారిని కలసి సహకారం తీసుకొని కృషి చేస్తామని తెలుపుతూ ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు గ్రంథాలయాల అభివృద్ధికి పాఠకుల సూచించిన పలు అంశాలను ఆయన సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎ .రెడ్డమ్మ మరియు స్థానిక పాఠకులు పి.సుబ్రహ్మణ్యం రెడ్డి . రిటైర్డ్ టీచర్. కేసువులనాయుడు కృష్ణారెడ్డి.జైపాల్ నాయుడు నాగరాజన్.హేమచంద్ర పాల్గొన్నారు

## ప్రజలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను గడువులోపు పరిష్కరించడం పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఈరోజు నిర్వహించిన పి జె ఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వివిధ సమస్యల పై 62 వినతలు స్వీకరించాం :
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



(చిత్తూరు, మార్చ్ 02 ,మనం న్యూస్): పిజిఆర్ ఎస్ లో ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. అర్జీదారుల ఫిర్యాదులను నిర్దేశించిన గడువు లోపుగా వారు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని PGRS కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ A. రాజేంద్రన్ ,డిఆర్ఓ మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్ లతో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో , చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, ,కలెక్టరేట్ ఏవో వాసుదేవన్, అర్బన్ ఎమ్మార్వో , కులశేఖర్, రూరల్ ఎంఆర్ఓ కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. గడువు ముగిసేలోగా అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. క్షేత్రస్థాయి అధికారులతో నిత్యం మానిటర్ చేసుకుంటూ అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలను శ్రద్ధ పెట్టి పరిష్కరించేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు, మొత్తం : 62, రెవిన్యూ మరియు సర్వే శాఖ 28, పంచాయతీ రాజ్ 2, పోలీస్ 4, డీఈవో 2, డిఆర్డిఏ 15, సివిల్ సప్లై 2, విద్యుత్ శాఖ 2, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 3, డ్వామా 2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 1, డిసేబుల్ వెల్ఫేర్ 1, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, ఆర్డీ ఓ, డిప్యూటీ కలెక్టర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో 'హ్యాకథాన్ 2026' పోస్టర్ ఆవిష్కరణ






నవకల్పనలకు వేదికగా చిత్తూరు: 'హ్యాకథాన్ 2026' పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులుచిత్తూరు: జిల్లాలోని యువతలో సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసేందుకు మరియు వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (SVCET – Autonomous), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'హ్యాకథాన్ 2026' అధికారిక పోస్టర్ ను చిత్తూరు జిల్లా గౌరవనీయ కలెక్టర్ గారు ఈరోజు ఆవిష్కరించారు.ఈ భారీ సాంకేతిక పోటీ మార్చి 27, 2026న SVCET కళాశాల వేదికగా జరగనుంది. ఈ కార్యక్రమం జిల్లా యంత్రాంగం మరియు విద్యాసంస్థల మధ్య సమన్వయానికి ఒక నిదర్శనంగా నిలిచింది.పాల్గొన్న ముఖ్య అతిథులు మరియు అధికారులు:ఈ కార్యక్రమంలో జిల్లా పాలనా యంత్రాంగం మరియు కళాశాల ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు: జిల్లా అధికారులు: గౌరవ జిల్లా కలెక్టర్ గారితో పాటు జాయింట్ కలెక్టర్ (Joint Collector), అసిస్టెంట్ కలెక్టర్ (Assistant Collector), జిల్లా రెవెన్యూ అధికారి (DRO), ఆర్.డి.ఓ (RDO), కలెక్టరేట్ ఏ.ఓ (AO) మరియు సబ్ కలెక్టర్ (Sub Collector) హాజరై తమ మద్దతును తెలియజేశారు. APSSDC అధికారులు: నైపు ణ్యాభి వృద్ధి సంస్థ ప్రతినిధులు పాల్గొని, విద్యార్థుల ఉపా ధికి ఇలాంటి పోటీలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. ముఖ్యాంశాలు:జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ, "సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సామాజిక సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో మన జిల్లా విద్యార్థులు ముందంజలో ఉండాలి. SVCET మరియు APSSDC కలిసి నిర్వహి స్తున్న ఈ హ్యాకథాన్ ఒక మంచి వేదిక," అని కొనియాడారు. ఈవెంట్ తేదీ: 27 మార్చి, 2026 వేదిక: SVCET (Autonomous), చిత్తూరు. లక్ష్యం: ఆర్టిఫిషియల్ ఇం టెలిజెన్స్, డేటా సైన్స్ మరియు సాఫ్ట్ వేర్ డెవల ప్ మెంట్ రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం. ప్రోత్సాహం: విజేతలకు నగదు బహుమతులు మరియు ప్రభుత్వ ప్రాజెక్టులలో భాగస్వామ్యం అయ్యే అవకాశం.> "ప్రభుత్వ మరియు విద్యాసంస్థల ఉమ్మడి కృషితో చిత్తూరును టెక్నాలజీ హబ్ గా మారుస్తాం. మార్చి 27న జరిగే ఈ పోటీలో ప్రతి ఒక్క విద్యార్థి పాల్గొని విజయం సాధించాలని ఆశిస్తున్నాను."> జిల్లా కలెక్టర్ గారు> చివరగా, SVCET యాజమాన్యం మరియు APSSDC అధికారులు జిల్లా కలెక్టర్ గారికి మరియు ఇతర అధికారులకు ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించినందుకు ధన్యవాదాలు తెలిపారు.జారీ చేసిన వారు: మీడియా విభాగం, శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (SVCET), చిత్తూరు.నేను మీకు ఇంకా ఏ విధంగా సహాయ పడగలను?ఈ ప్రెస్ నోట్ ను ఇంగ్లీష్ వెర్షన్ లో కూడా సిద్ధం చేయ మంటారా? లేక ఈ ఈవెంట్ కోసం రిజిస్ట్రేషన్ ఫారమ్ నమూనా తయారు చేయమంటారా?



## మొగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు

బంగారుపాళ్యం మార్చ్ 2 మనం న్యూస్. శ్రీ మొగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 7:30 నుండి 9 గంటల వరకు ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మునిరాజు. ఆలయ ధర్మకర్త ఎం. బి. విజయకుమార్ నాయన వారు సోమవారం తెలిపారు. ఆలయ సాంప్రదాయపకరం ఆలయ అర్చకులు గంగాధరం గురుకుల. రెడ్డప్ప గురుకుల. అష్టోత్తర గురుకుల. సోమేశ్వర గురుకుల. ఆలయం శుభ్రపరిచి ఆలయానికి మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. బలిజిపల్లి. టేకుమంద. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. జిల్లాలోని పలమనేరు. చిత్తూరు. బైరెడ్డిపల్లి. కుప్పం. జిల్లా గార్జిల్లా అన్నమయ్య జిల్లా. బాలాజీ జిల్లా. రాష్ట్రముగా రాష్ట్రం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి. సోమవారం కాడముతో ముగిలేశ్వర స్వామి ఆలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది. ఆలయ ఇన్స్పెక్టర్ శరవణ. మధు. బాలాజీ. భక్తులకు అన్ని వసూలు ఏర్పాటు చేశారు. ఆలయం తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు


## దుకాణాలను తనిఖీ చేస్తూ షాపు యజమానులకు పన్ను కట్టాలని వివరిస్తున్న


- మండల ఎంపీడీవో పురుషోత్తం



వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 2: వెదురు కుప్పం మండలం పంచాయితీ రాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు వెదురుకుప్పం ఎంపిడిఓ పురుషోత్తం,వెదురుకుప్పం గ్రామ పంచాయితీ నందు పన్ను చెల్లించని దుకాణాలను తనిఖీ చేసి, దుకాణ యజమానులను పన్ను మొత్తాన్ని వెంటనే చెల్లించవలసింధిగా సూచించడం జరిగింది. ఈ సంధర్భంగా ఎంపిడిఓ పురుషోత్తం,మాట్లాడుతూ వెదురుకుప్పం మండలంలో ఫిబ్రవరి 20 నాటికి ఇంటి పన్నుల వసూళ్లు 100% పూర్తయ్యాయని, అందరు పంచాయతీ అభివృద్ధి అధికారులు దుకాణ యజమానుల నుండి పన్ను వసూళ్ళు కూడా వెంటనే పూర్తి చేయవలసిందిగా ఆధేసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి కోదండరామి రెడ్డి పాల్గోనడం జరిగింది.

## పూతలపట్టువరదరాజ స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి పూజ





పూతలపట్టు మార్చి 2 మనం న్యూస్: పూతలపట్టు వరదరాజ స్వామి దేవాలయము నందు మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత సత్యనారాయణ పూజా కార్యక్రమం జరుగుతున్నట్లు ఆలయ అర్చకులు నరసింహులు తెలియజేశారు చంద్రగ్రహణం సందర్భంగా ముందుగానే 9 గంటలకు పూజ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలియజేశారు భక్తులందరూ తగిన సమయానికి వరదరాజస్వామి దేవాలయానికి వచ్చి శ్రీదేవి భూదేవి సమేత దేవాలయము నందు పాల్గొన మాసము సత్యనారాయణ పూజలో పాల్గొని సామి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నట్లు ఆయన తెలిపారు

## కాణిపాకం లో అరుణోదయ పుస్తక ఆవిష్కరించిన ఎమ్మెల్యే మురళీమోహన్ మాజీమంత్రి గల్లా అరుణకుమారి!





పూతలపట్టు కాణిపాకం మార్చి 2 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి సన్నిధిలో సోమవారం అరుణోదయ పుస్తకాన్ని ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి పుస్తకాన్ని ఆవిష్కరించారు

వినాయక స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రివర్యులుగల్లా అరుణ కుమారి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ స్వామివారిని దర్శించుకున్నారు, తరువాత ఆలయంలోని ధ్వజస్తంభం దగ్గర కాణిపాకంలో అరుణోదయం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, తరువాత ఆస్థాన మండపం నందు సమావేశం నిర్వహించడం జరిగింది, సమావేశం నందు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్ మాట్లాడుతూ కాణిపాకం దేవస్థానం అభివృద్ధిలో గల్లా అరుణ కుమారి కీలకపాత్ర పోషించిందని కొనియాడారు, ప్రతిచోట అడుగడుగునా దేవస్థానం అభివృద్ధిలో అడుగులు కనబడుతుందని తెలియజేశారు, గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ అభివృద్ధికి స్థలాలు ఇచ్చిన వారికి న్యాయం చేయాలని సూచించారు, ఇప్పుడు పాలకులు అదే విధంగా అభివృద్ధి చేయాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మణి నాయుడు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ మాజీ ఈ.ఓ కేశవులు, ఈ.ఈ వెంకట నారాయణ, చిత్తూరు డిపిఓ సుధాకర్, పుస్తక రచయిత రమేష్ నాయుడు, మాజీ చైర్మన్ జగన్నాథ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ వి వైద్య కళాశాల వైద్య విద్యార్థులు క్రీడల్లో పథకాల పంట

తిరుపతి,మార్చి 02,మనం న్యూస్:ఎస్వీ వైద్య కళాశాల వైద్య విద్యార్థులు వివిధ క్రీడల్లో పతకాల పంట పండిస్తున్నారు.ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు, వైద్య విద్యార్థులకు ప్రశంసాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైద్యంలోనే కాకుండా, మా ఎస్ వి వైద్య కళాశాల వైద్య విద్యార్థిని, విద్యార్థులు, క్రీడల్లో ముందంజలో ఉండటం, ఎంతో సంతోషమని అదేవిధంగా మానసిక ఉల్లాసానికి, ఉత్తమమైన వైద్యం అందించడంలోనూ, ఆ వైద్య విద్యార్థులు ఎప్పుడు ముందుంటారని వైద్య విద్యార్థుల ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ రోజా రమణి మహిళా వైద్య విద్యార్థులకు అదనంగా మంచి డైట్, పౌష్టికాహారము, గుడ్డు పాలు, డ్రై ఫ్రూట్స్ను కూడా అందించవలసిందిగా ఈ సందర్భంగా ఆమెకి తెలిపారు. డాక్టర్ రోజా రమణి ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు ప్రతి విద్యార్థి క్రీడల్లో కూడా పాల్గొనడానికి అదనంగా పౌష్టిక ఆహారాన్ని అందించబోతున్నామని, క్రీడలకు కావలసిన న్యూట్రిషన్ ఫుడ్ ను ఇకమీదట అందిస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.గతవారం తిరుపతి ఐఐటి సన్యోగ -26 లో జరిగిన క్రీడల్లో ముందంజలో నిలిచిన వివిధ విభాగాల నుంచి పతకాల పంట పండించారు క్రీడల్లో పాల్గొన్న వైద్య విద్యార్థిని, విద్యార్థులు ఈ క్రింది విధంగా తెలియపరుస్తున్నాం.1)టేబుల్ టెన్నిస్ లో రన్నర్స్ గాఏ భార్గవి, కపర్తి గాయత్రి, సి ప్రసన్న జస్మిత, పి. దీరేనాషాట్ పుట్ లో సిల్వర్ మెడల్ సాధించిన ఏ. జ్ఞాన ప్రసూన.రిలే లో సిల్వర్ పథకాలు సాధించిన బి వినయ్ కుమార్, సి. ఆధ్విన్ ప్రాఖ్యాతి, జీ.కే శ్రీనాథ్, కె. బెన్ను.లాంగ్ జంప్ లో సిల్వర్ పథకం సాధించిన జీ.కే శ్రీనాథ్ హై జంపులో సిల్వర్ పథకం సాధించిన జీకే శ్రీనాథ్ వంద మీటర్ల రన్నింగ్స్ లో సిల్వర్ పథకం సాధించిన జీకే శ్రీనాథ్ ఇలా క్రీడల్లో పతకాల పంట పండించిన వైద్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు, క్రీడల్లో పాల్గొన్న వైద్య విద్యార్థి విద్యార్థులు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీరకిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామిని దర్శించుకున్న బాంబే హైకోర్టు న్యాయమూర్తి

- జస్టిస్మంజుషా దేశ్ పాండే



పూతలపట్టు కాణిపాకం మార్చి 2 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి నీసోమవారం బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మంజూష దేశ్ పాండే కుటుంబ సమేతంగాదర్శించుకున్నారువీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపరింటెంట్ వాసు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## వేము విద్యాసంస్థల చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి





పూతలపట్టు మార్చి 2 మనం న్యూస్: పూతలపట్టు మండలంకొత్తకోట సమీపానగల మేమువిద్యాసంస్థల చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు ని సోమవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారుసం దర్భంగాగ్రంథాలయాల అభివృద్ధి సంబంధించిన డిజిటల్ గ్రంథాలయాలు తదితర అంశాల పైన వారి యొక్క విలువ విలువైన సలహాలు తీసుకోవడం జరిగింది రెడ్డి వారి గురువారెడ్డిని శాలువా మెమొంటోంది వేము విద్యాసంస్థల చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు సత్కరించారు అదేవిధంగా వారి యొక్క సెంట్రల్ లైబ్రరీని సందర్శించి పలు విషయాలను లైబ్రరీ ఇంద్రజ ద్వారా తెలుసుకుని అక్కడే ఉన్న విద్యార్థులతో కలిసి ఎక్కువ సమయం కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి ఆయన తోపాటు పూతలపట్టు గ్రంథాలయ అధికారి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



కురబలకోట, మార్చి 2, మనం న్యూస్ :మండలంలోని అంగళ్లులోని డిసిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యతపై కళాకారులు అవగాహన కల్పించారు. బ్రాంచ్ మేనేజర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ కేవైసీ,సికేవైసీ, సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు కేవైసీ చేయించుకోవడం వల్ల ఎలాంటి నిరంతరాయం లేకుండా అకౌంట్ ను కొనసాగించుకోవచ్చన్నారు. అదేవిధంగా ఇన్సూరెన్స్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన,ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన గురించి వివరించారు. వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి,ఆధార్ అకౌంట్ నెంబర్ మొదలైన వాటి గురించి అడిగినట్లయితే ఇవ్వకూడదని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ డి యుగంధర్ సిబ్బంది తరితరులు పాల్గొన్నా.రు

## వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించండి



( చిత్తూరు, మార్చ్02 , మ న ం న్యూస్): ప్రజల నుంచి అందే వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. సోమవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు అందించిన వినతులను పరిశీలించి.. వాటిపై సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. పీజీ ఆర్ఎస్ వినతులపై సకాలంలో విచారణ పూర్తి చేసి పరిష్కరించి నివేదికలు సమర్పించాలన్నారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ -3, పింఛను -3, టిడ్కో -2, రెవెన్యూ -2, టౌన్ ప్లానింగ్ -2, పబ్లిక్ హెల్త్ -1 చొప్పున మొత్తం 13 వినతులు అందాయి. కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి. ఎంహెచ్వో డా.లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో ఘనంగా సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 70వ వార్షికోత్సవం.....

- రైతులకు శాస్త్రీయ నిల్వ సేవలే మా లక్ష్యం - మేనేజర్ రమేష్ బాబు
- రిటైర్డ్ మేనేజర్ సిద్ధరామయ్య ని సిబ్బంది ఘనంగా సన్మానించారు




రేణిగుంట మనం ఫిబ్రవరి 2: తిరుపతి జిల్లా రేణిగుంటలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో 70వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వ్యవసాయ ఉత్పత్తుల పరిరక్షణలో మరియు శాస్త్రీయ నిల్వ పద్ధతుల్లో సి డబ్ల్యూ సి పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు, భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ స్థాపించి 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, రేణిగుంట యూనిట్ లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేనేజర్ రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు సరైన నిల్వ వసతులు కల్పించి, అవి పాడవకుండా శాస్త్రీయ పద్ధతులను అవలంబించడంలో సి.డబ్ల్యూ.సి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. 70 ఏళ్లుగా సంస్థ నిరంతరాయంగా అందిస్తున్న సేవలను ఆయన గుర్తు చేశారు.నేడు మా సంస్థ 70వ ఫౌండేషన్ డే జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. రేణిగుంట గోదాము ద్వారా ఎంతోమంది రైతులకు, వ్యాపారులకు మేము లాయల్ సర్వీసెస్ అందిస్తున్నాం. అత్యాధునిక టెక్నాలజీతో పంటల రక్షణకు పెద్దపీట వేస్తున్నాం."ఈ కార్యక్రమంలో రిటైర్డ్ మేనేజర్ సిద్ధరామయ్య ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఆయనను సిబ్బంది ఘనంగా సన్మానించారు

## గుర్తింపు పొందని ప్రైవేటు ఆసుపత్రుల వివిధ క్లినిక్లను అనుమతి

- APMCE చట్టం ప్రకారం వారం రోజులలో దరఖాస్తులు చేసుకోవాలి
- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి



(చిత్తూరు, మార్చ్ 2,మనం న్యూస్):గుర్తింపు పొందని ప్రైవేటు ఆసుపత్రుల వివిధ క్లినిక్లను అనుమతి కొరకు APMCE చట్టం ప్రకారం వారం రోజులలో దరఖాస్తులు చేసుకోవాలిజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి టి సుధారాణి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. APMCE చట్టం ప్రకారంయాక్టులోని నియమ నిబంధనల మేరకు, కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, చిత్తూరు వారి ఆదేశాల మేరకు, చట్టాన్ని ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది. జిల్లాలోని గుర్తింపు పొందని ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్లు, డయాగ్నోస్టిక్ సెంటర్లు, డెంటల్ క్లినిక్లు, ఫిజియోథెరపి యూనిట్లు వారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి / జిల్లా రిజిస్టర్ (APMCE Act), చిత్తూరు వారి వద్ద వారం రోజులలో ధరఖాస్తు చేసుకోవాలని ఇందు మూలంగా ఆదేశాలు జారీ చేయడమైనది.తదుపరి, గడువులోపు ధరఖాస్తు సమర్పించని యెడల లేదా పత్రికా ముఖంగా ఆదేశాలను విస్మరించిన వారి ఆసుపత్రులు మరియు సెంటర్లపై, పై తెలిపిన సూచికలోని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును. ధరఖాస్తు పూర్తి వివరాలకు మరియు ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయములో సంప్రదించవలెను.ఇది వరకే గుర్తింపు పొందిన అన్నీ ప్రైవేటు ఆసుపత్రులు పై తెలిపిన చట్టంలోని నియమ నిబంధనలు మేరకే వైద్య సేవలు అందించాలని, అన్నీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, నివేదలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఇందు మూలంగా ఆదేశాలు జారీ చేయడమైనది. పై ప్రకటనలో తెలిపారు

## చిత్తూరు ఎంపీ కార్యాలయంలో రాథేయ్ కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీ రాథేయ్ గారి పుట్టినరోజు వేడుకలు

- రాథేయ్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ల ప్రసాదరావు గారు



చిత్తూరు:రాథేయ్ కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీ దగ్గుమళ్ళ రాథేయ్ బాబు గారి పుట్టినరోజు వేడుకలను చిత్తూరు ఎంపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు ముఖ్య అతిథిగా హాజరై , భారీ కేక్ కట్ చేసి, శ్రీ రాథేయ్ బాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాథేయ్ కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీ దగ్గుమళ్ళ రాథేయ్ బాబు గారు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరిన్ని జరుపుకోవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ ఏ.యస్.మనోహర్ గారు ,చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సునీల్ చౌదరి గారు, మాజీ జెడ్పీ సీఈఓ శ్రీ రాజశేఖర రావు గారు, టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ కాజూరు శ్రీనివాస్ గారు, తెలుగు దేశం పార్టీ నాయకులు శ్రీ మధు గారు, శ్రీ ధరణి గారు, జీవన్ రెడ్డి గారు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మూడు చక్రాల స్కూటీ వాహనాల మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక



(చిత్తూరు,మార్చ్02,మనం న్యూస్):-విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా మరియు వృద్ధుల సంక్షేమ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయక సంస్థ ఆధ్వర్యంలో, చిత్తూరు జిల్లా స్థాయిలో మోటరైజడ్ మూడు చక్రాల స్కూటీ వాహనాల మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్లోనే సోమవారం PGRS హాలులోని సమావేశ మందిరంలో దరఖాస్తుల స్క్రూట్నీ కార్యక్రమం నిర్వహించారుఈ సమావేశంలో మోటరైజడ్ మూడు చక్రాల స్కూటీ వాహనాల కోసం చిత్తూరు జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న విభిన్న ప్రతిభావంతులైన అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీ సభ్యులు సవివరంగా పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, అర్హతా ప్రమాణాలు మరియు నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు.సమావేశంలో లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వికలాంగత శాతం, వాహనం అవసరం, ఉపాధి అవకాశాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని అర్హులైన వారిని ఎంపిక చేశారు. ఈ పథకం ద్వారా విభిన్న ప్రతిభావంతులకు స్వావలంబన కల్పించడంతో పాటు, వారి దైనందిన జీవనంలో రవాణా సమస్యలను తగ్గించి, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు.ఈ జిల్లా స్థాయి కమిటీ సమావేశం లో డీఆర్డీఏ పిడి శ్రీదేవి, డి టి సి నిరంజన్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి.నరసింహులు, డిసిహెచ్ఎస్ నుండి డాక్టర్ అనిల్ కుమార్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు విభిన్న ప్రతిభ వంతుల సంఘ నాయకులు మరియు జిల్లా లోని అన్ని నియోజకవర్గల లోని లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పులివర్తి నానిని సన్మానించిన...!

- కాపునాడు జిల్లా అధ్యక్షులు సరిత నాగరాజు.

చంద్రగిరి మార్చి 2 మనం న్యూస్ : చారిత్రాత్మక చంద్రగిరి కోటలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్న స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని ని తిరుపతి జిల్లా కాపునాడు అధ్యక్షులు సరిత నాగరాజు మరియు కాపునాడు సభ్యులు ఘనంగా సన్మానించారు. సోమవారం చంద్రగిరి కోట లో కాపునాడు నాయకులు మరియు సభ్యులు ఎమ్మెల్యే పులివర్తి నానిని ఘనంగా ఆహ్వానించి, దుశ్శాలవ తప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే గారి ఆలోచనకు కాపులు ఎల్లప్పుడూ కోటమ ప్రభుత్వానికి మద్దతు ఉంటుందని సరిత నాగరాజు అన్నారు. ఈ క్రమంలో చంద్రగిరి కోటను ఎమ్మెల్యే మరియు నాయకులు, కాపునాడు నాయకులు, సభ్యులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాపునాడు కుటుంబ సభ్యులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యాన శాఖ తరపున

- రైతులు మరియు రైతుసంఘ నాయకుల సమక్షంలో తమిళనాడు పర్యటన
- జెండా ఊపి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు మరియు వైస్ చైర్మన్ శరవణ




కుప్పం మార్చి 2 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన శాఖ తరపున కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోని పలువురు రైతులు మరియు రైతు సంఘ నాయకుల సమక్షంలో ఎక్స్పోజర్ విజిట్ తమిళనాడుకు బయలుదేరడం జరిగింది. ఈ పర్యటన తమిళనాడు లోని పలు జిల్లాల్లో క్షేత్రస్థాయిలో రైతులు అక్కడ పాటిస్తున్న కొత్త యాజమాన్య పదతులు గురించి తెలుసుకోవడం జరుగుతుంది. ఈ ప్రోగ్రాం ఐదు రోజులు అనగా 1 వతేది నుండి 5 వతేది వరకు జరుగును . ముఖ్యంగా అరటిలో యాజమాన్య పద్ధతులు, వట్టివేర్ లాంటి కొత్త పంటల సాగు గురించి తెలుసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని గౌరవ కుప్పం మార్కెట్ చైర్మన్ రాజు గారి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శరవణ ,డైరెక్టర్ తులసి, హరినాథ్ రెడ్డి ఉద్యాన సహాయ సంచాలకులు పల్లవి ఉద్యాన అధికారిని వింధ్య, రైతు సంఘం నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు

## బంగారు తాళిబొట్టు దొంగతనం చేసిన మహిళ అరెస్ట్.



తిరుమల, మార్చి 02,మనం న్యూస్:శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన వృద్ధ మహిళను లక్ష్యంగా చేసుకుని మత్తు మాత్రలు ఇచ్చి బంగారు తాళిబొట్టు చైన్ దొంగతనం చేసిన వల్లి 56 సం మహిళను తిరుమల టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. 2020సం జనవరి తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద వృద్ధ మహిళ (72 స)ను నమ్మబలికి, ఆమెకు టీలో మత్తు మాత్రలు కలిపి ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేసి, ఆమె మెడలో ఉన్న సుమారు 73 గ్రాముల బరువున్న బంగారు తాళిబొట్టు చైన్ను అపహరించిన ఘటనపై తిరుమల-1 టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసును విచారించిన పోలీసులు 02-03-2026 న తిరుమల హెచ్టి కాంప్లెక్స్ పార్కింగ్ వద్ద నిందితురాలిని అదుపులోకి తీసుకుని విచారించగా, నేరాన్ని ఒప్పుకుంది.నిందితురాలి వద్ద నుండి సుమారు 8.4 గ్రాముల బంగారు చైన్, నిద్ర మాత్రలు – 8, ఒక ఇనుప కట్టర్ పరికరం, ఒక చీర మరియు ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.నిందితురాలు వల్లి 56, సం" భర్త పేరు ఎఫ్. బుజ్జిబాబు, జాన్సీ నగర్, గుంటూరు జిల్లా. ప్రస్తుతం ఈస్ట్, తమిళనాడు ప్రాంతంలో తాత్కాలికంగా నివసిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఈ కేసులో నిందితురాలిపై ఐ పి సి సెక్షన్ 379 తో పాటు ఐ పి సి సెక్షన్ 328 కింద కూడా కేసులు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు తరలించారు.తిరుమలకు దర్శనార్థం వచ్చే భక్తులు అపరిచితులు ఇచ్చే ఆహార పదార్థాలు, పానీయాలు లేదా మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించవద్దని పోలీసులు సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు గమనించినట్లయితే వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## బంగారుపాళ్యం మండల ప్రభుత్వ అధికారులను కలసిన రాష్ట్ర ఆర్టిఐ అధ్యక్షులు జన్నావుల సురేంద్రబాబు.



బంగారుపాలెం మార్చి 2.మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం నందు రాష్ట్ర ఆర్టిఐ అధ్యక్షులు ఆర్టిఐ. FOR SOCIAL JUSTICE /జన్నావుల సురేంద్రబాబు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులతో బంగారుపాళ్యం మండల ప్రభుత్వ అధికారులను కలసి మర్యాదపూర్వకంగా సోమవారం శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర బాబు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సకాలంలో స్పందించి తగు న్యాయం చేయాలని సిఐ గారిని కోరారు.ప్రజల అభిమానం,ప్రజల మనసును గెలుచుకున్న గొప్ప వ్యక్తి మాకు సీఐ గా రావడం అదృష్టమని ఆయన తెలిపారు. ఆర్.టి.ఐ విధి విధానాల గురించి ఇప్పటికే ప్రజల్లో తీసుకెళ్లినట్లు, సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు సురేంద్రబాబు తెలిపారు. జిల్లా స్థాయిలో కూడా ప్రజలకు అవగాహన కార్యక్రమం పై ఇప్పటికే పలుమార్లు తెలియజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా త్వరలో ఆర్టిఐ బోర్డులను కూడా ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఆర్టిఐ అధ్యక్షులు జన్నావుల సురేంద్ర తెలిపారు. మండల తాసిల్దార్ షబ్బీర్, సీఐ కత్తి శ్రీనివాసులు, మండల అభివృద్ధి అధికారి మహేష్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ దినకర్, మండల సబ్ రిజిస్టర్ యోగానంద రెడ్డి లను ఆర్టిఐ తరఫున ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ రెడ్డి, అశోక్ కుమార్,వెంకటరమణ,శంకర్ నాయుడు,రెడ్డప్ప,హేమచంద్ర,మొగిలయ్య,సుందర రాజ్,రఘు,మోహన్,శ్రీనివాసులు,జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయం ముద్దు.. రసాయనిక వ్యవసాయం వద్దు





గుడుపల్లి మార్చి 2 మనం న్యూస్ కుప్పం ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు గుడిపల్లి మండలం గుత్తార్లపల్లి గ్రామంలో ఆరోగ్యము మరియు పోషణ భద్రతపై, ఫుడ్ బాస్కెట్ కార్యక్రమాన్ని మార్చి 8వ తేదీ ముఖ్యమంత్రి వర్యులు చేతుల మీదుగా పంపిణీ చేయు సందర్భంగా ర్యాలీగా చేయడం జరిగింది. ఈ ఫుడ్ బాస్కెట్ నందు సుమారు 10 రకాల నిత్యావసర సరుకులు అంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన చిరుధాన్యాలు ఉంటాయి అన్నారు, ఆరోగ్యమే మహాభాగ్యమని కుప్పం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జి.ఎం. రాజు, ప్రకృతి సేద్యం ముద్దు రసాయనిక సేద్యం వద్దు అంటూ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఏఎంసీ డైరెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామం అంతా ప్రకృతి సేద్యం ఏటీఎం మోడల్స్ కిచన్ గార్డెన్స్ న్యూట్రి గార్డెన్స్ వేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఫుడ్ బాస్కెట్ పై అవగాహన కల్పిస్తూ స్కూల్ పిల్లలతో ర్యాలీ నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో షణ్ముగం వెంకట్ స్వామి సిసి సుదారత్నం ఎస్ఆర్పి అమరమ్మ ధనమ్మ స్వయం సహాయక సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారత కోసం

# అన్ని లైన్ విభాగాల సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలి.

▪ DLSA జడ్జి భారతి






(చిత్తూరు, మార్చి 2,మనం న్యూస్):- మహిళల సాధికారత కోసం అన్ని లైన్ విభాగాల సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలి. అనిDLSA జడ్జి భారతి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని అంబేద్కర్ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా ఐ సి డి సి శాఖ ఆధ్వర్యంలోమిషన్ శక్తి – సంకల్ప హబ్ 20 రోజుల కార్యక్రమం & అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్ల అమలులో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా DLSAజిల్లా జడ్జి మాట్లాడుతూబాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణలు, మహిళలపై హింస, POCSO మరియు డ్రగ్ దుర్వినియోగం వంటి సమస్యల నివారణకు గ్రామ స్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారుతల్లిదండ్రులు మరియు పిల్లల మధ్య పరస్పర సంభాషణ, పర్యవేక్షణ మరియుకౌన్సెలింగ్అత్యవసరమనిసూచించారు.పాఠశాల స్థాయిలో విద్యార్థుల మనస్తత్వ మార్పు కోసం అవగాహన శిబిరాలు నిర్వహించాలి.మొబైల్ వినియోగం వల్ల పెరుగుతున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి.మహిళా సంఘాలతో (Self Help Groups) పరస్పర సమావేశాలు నిర్వహించి సామాజిక అవగాహన పెంపొందించాలి.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి (NSDC కోర్సులు) మరియు ఉద్యోగ అవకాశాలపై మార్గదర్శనం అందించాలి.బాల కార్మికత్వ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.టీనేజ్ గర్భధారణలు, రక్తహీనత, తక్కువ బరువు శిశువులు, మాతృ మరణాలు వంటి ఆరోగ్య సమస్యల నివారణకు వైద్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అనంతరం ఐ సి డి సి పి డి వెంకటేశ్వరి మాట్లాడుతూజిల్లా కలెక్టర్ గారి ఆదేశాలనుస రింdw&cw ఆధ్వర్యంలో "సంకల్ప హబ్ – 20 రోజుల కార్యక్రమం" మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో PO వెంకటరమణ గారు, medical సూపరింటెండెంట్ ఉషశ్రీ మేడం గారు, DMHO నుండి రాజేంద్ర ప్రసాద్ గారు, lead bank manager హరీష్ గారు, DWMA అధికారిణి ధనలక్ష్మి గుణశేఖర్ గారు DSDO, మంజుల DRDA, పద్మజ Employeement officer, సావిత్రమా కాలేజ్ ప్రిన్సిపుల్ ఉషారాణి, మహిళలు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసలు గారు, తదితరులు పాల్గొన్నారు

# గంజాయి అక్రమ రవాణాపై కుప్పం పోలీసుల ఉక్కుపాదం

▪ 40 కిలోల గంజాయి స్వాధీనం – 8 మంది అరెస్ట్



కుప్పం మార్చి 2 మనం న్యూస్: కుప్పం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై నిర్వహించిన తనిఖీల్లో భాగంగా 40 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని 8 మందిని అరెస్ట్ చేయడమైనది. జిల్లా ఎస్పి గారి ఆదేశాల మేరకు, కుప్పం ఎస్డిపిఓ వారి పర్యవేక్షణలో, 02ఉదయం సుమారు 10 గంటలకు కుప్పం పట్టణ పరిధిలో కుప్పం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారు, కుప్పం ఎస్ఐ బాబు మరియు సిబ్బంది కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన 8 మంది వ్యక్తులు ఒడిశా రాష్ట్రం కటక్ ప్రాంతం నుండి కేరళ రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న సుమారు 40 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, వారిని అరెస్ట్ చేసి, 1985 ప్రకారం నిందితులపై కేసు నమోదు చేసి, ముద్దాయిలను రిమాండ్ కు తరలించడమైనదిఅరెస్ట్ కాబడిన వారి వివరములుఎస్ కె హాసిబుల్, వయస్సు 23 సం.లు, తండ్రి పేరు భాషాన్, కులం:ముస్లిం–షేక్, వృత్తి:మేస్త్రి, సీతానగర్ గ్రామం, సాగర్పర పోస్ట్, బెర్హాంపుర్ తాలూకా, ముర్షిదాబాద్ జిల్లా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రం ఎస్ కె .నామిజుల్, వయస్సు 20 సం.లు తండ్రి పేరు భాషాన్, కులం:ముస్లిం–షేక్, వృత్తి:మేస్త్రి, సీతానగర్ గ్రామం, సాగర్పర పోస్ట్, బెర్హాంపుర్ తాలూకా, ముర్షిదాబాద్ జిల్లా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రంసౌమిక్ మండల్, వయస్సు 23 సం.లు తండ్రి పేరు సంజయ్ మండల్, కులం:వైష్ణవ్, వృత్తి:పెయింటింగ్, నబింగ్రామ్ గ్రామం, సాగర్పర పోస్ట్, బెర్హాంపుర్ తాలూకా, ముర్షిదాబాద్ జిల్లా, వెస్ట్ బెంగాల్.సుమన్ దాస్, వయస్సు 20 సం.లు తండ్రి పేరు గనిన్ దాస్, కులం:వైష్ణవ్, వృత్తి:కూలి, నబింగ్రామ్ గ్రామం, సాగర్పర పోస్ట్, బెర్హాంపుర్ తాలూకా, ముర్షిదాబాద్ జిల్లా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రం ఎస్ కెహాసినూర్ జమాన్, వయస్సు 31 సంవత్సరాలు, తండ్రి పేరు మెచ్చూర్ షేక్, కులం:ముస్లిం–షేక్, వృత్తి:మేస్త్రి, ఖాజీపర గ్రామం, జాలంగి పోస్టు, ముర్షిదాబాద్ జిల్లా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రంముత్తకిమ్ మాలిత, వయస్సు 23 సంవత్సరాలు, తండ్రి పేరు హాఫిజుల్ మాలిత, కులం:ముస్లిం–మాలిత, వృత్తి:కూలి, పరాష్ పూర్ గ్రామం, దొరంపూర్ పోస్టు, ముర్షిదాబాద్ జిల్లా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రం కిరణ్ మండల్, వ.27 సం.లు, తండ్రి పేరు బద్దర్ మండల్, కులం: ముస్లిం–మండల్, వృత్తి: మేస్త్రి హెల్పర్, పరాస్ పూర్ గ్రామం, దొరంపూర్ పోస్టు, జోలాంగి పోలీస్ స్టేషన్, ముర్షిదాబాద్ జిల్లా, వెస్ట్ బెంగాల్ మోజమ్ మండల్, వయస్సు 54 సం.లు, తండ్రి పేరు సుఖ్ చాంద్,కులం:ముస్లిం–మండల్, వృత్తి:కూలి, కిత్తనీయ పారా, షాబ్రాన్ పూర్ పోస్టు, జోలాంగి పోలీస్ స్టేషన్, ముర్షిదాబాద్ జిల్లా, వెస్ట్ బెంగాల్ మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగిస్తున్నారని చిత్తూరు జిల్లా ఎస్పి గారు తెలిపారు. ఎవరైనా గంజాయి వంటి మాదక ద్రవ్యాలను అక్రమంగా తరలించినా, విక్రయించినా లేదా సేవించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరడమైనది.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల పై జిల్లా సదస్సును జయప్రదం చేయండి

▪ కరపత్రాల ఆవిష్కరణలో నేతల పిలుపు




శ్రీకాళహస్తి, మార్చి 02,మనం న్యూస్: రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ప్రభుత్వ వైఖరి పై దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మార్చి 9 వ తేదీన శ్రీకాళహస్తి లో జరిగే జిల్లా స్థాయి సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాళయ్య లు పిలుపునిచ్చారు. సోమవారం శ్రీకాళహస్తి అంబేద్కర్ భవన్ లో జిల్లా సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జనమాల గురవయ్య మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు సామాజిక న్యాయం వెనుకబడిన వర్గాలకు ఉపాధి కల్పన కోసం కూటమి ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించడం లేదని ఆయన విమర్శించారు అణగారిన వర్గాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పలు రాష్ట్రాలు సంఘాలు కోరుతున్నాయి అందులో కర్ణాటక హర్యానా రాష్ట్రాలు స్థానిక అభ్యర్థులకు ప్రైవేట్ రంగాల లో ఉద్యోగాల్లో 75% రిజర్వేషన్ కల్పించే బిల్లులను కూడా తెచ్చాయి మన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు ఆంధ్రప్రదేశ్లో ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు ఓబీసీలకు నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం చేసిన తప్పే ఈ ప్రభుత్వం కూడా చేస్తున్నది గత ప్రభుత్వం రద్దు చేసిన 28 సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం తిరిగి పునరుద్ధించాల్సి ఉండగా కనీసం ఆ ధ్యాస కూడా లేకుండా దళిత గిరిజనులకు తీరని అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు దళిత గిరిజన హక్కులు నిధులు సద్వినియోగం చేసుకోవడానికి దారి మళ్లించిన నిధులను తిరిగి మళ్ళీ సాధించాలంటే దళిత హక్కుల పోరాట సమితి జిల్లా స్థాయిలో జరుగుతున్నటువంటి సదస్సుకు జిల్లాలో ఉన్నటువంటి యావన్మంది దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేదలు పాల్గొని సదస్సును జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి చిన్నం కాళయ్య మాట్లాడుతూ ప్రైవేట్ రంగ సంస్థలు 85 శాతానికి విస్తరించడం వల్ల ప్రైవేట్ ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్లు ఏర్పాటు చేయాల్సి ఉంది విద్య ఆరోగ్యం మౌలిక సదుపాయాలు మరియు స్వయం ఉపాధి కల్పనకు 40% నిధులు వినియోగించాలని ఉన్నా రాష్ట్ర ప్రభుత్వాలు చేయకపోవడం దారుణం అన్నారు. శ్రీసిటీ లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని అలాంటి పరిశ్రమల పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. శ్రీకాళహస్తి పట్టణంలో 9వ తేదీన జరిగే జిల్లాస్థాయి సదస్సుకు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జేవీ ప్రభాకర్ కరువది సుబ్బారావు ఎస్వీ యూనివర్సిటీ మాజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి సవరయ్య ప్రొఫెసర్ మురళీధర్ జాతీయ సంస్కృత విద్యాలయం ప్రొఫెసర్ పి వెంకట్రావు డాక్టర్ మేడికొండ ప్రసాద్ రావు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ నాగరాజు తదితరులు పాల్గొంటున్నారు. కావున దళిత గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయగలరని కోరుతున్నాము ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఆర్ బలరాం, జిల్లా నేతలు జె తులసీ రాజన్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఆర్ గోపి, యం శివ కుమార్, పులి శ్రీకాంత్, చందమామల కోటయ్య ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సి చారులత తదితరులు పాల్గొన్నారు.

## కర్లగట్టలో నూతన దివ్యాంగ పెన్షన్ల పంపిణీ

శాంతిపురం మండలం మార్చి 2 మనం న్యూస్: మండల పరిధిలోని కర్లగట్ట గ్రామపంచాయతీలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నూతనంగా 12 మందికి వికలాంగుల పెన్షన్ ను ప్రభుత్వం మంజూరు చేసింది.మంజూరైన పెన్షన్లను సోమవారం కర్లగట్ట గ్రామపంచాయతీ టిడిపి నాయకులు పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి ఒక్కొక్కరికి రెండు నెలల పెన్షన్ ను12000 చొప్పున అందించారు.వికలాంగులకు నూతన పెన్షన్ అందడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జ్ గిరిధర్,రుద్రప్ప, చంద్ర, మురుగేష్ మరియు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే పులివర్తి నానికి బలిజలు ఘన సన్మానం


తిరుపతి రూరల్: విజయనగర సామ్రాజ్యాన్ని చంద్రగిరి కోట కేంద్రంగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) చంద్రగిరిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం అభినందనీయమని బలిజ సంఘం నాయకులు సరిత నాగరాజు రాయల్, తమ్మిశెట్టి మురళి రాయల్ అన్నారు. సోమవారం రఘునాథ రిసార్ట్స్లోని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నానిని కలిసి ఘనంగా సన్మానించారు. చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు, శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నించడం చాలా శుభ పరిణామం పేర్కొన్నారు. అనంతరం శాలువా కప్పి గజ పూలమాల తో బలిజ సంఘం నాయకులు సత్కరించి అభినందనలు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని బలిజల చిరుకాల వాంఛని కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే పులివర్తి నాని, ద్వారా సాకారం అవుతున్నందునకు . శ్రీకృష్ణదేవరాయల పట్ల పులివర్తి నాని చూపిన అభిమానానికి బలిజలు, కాపులందరం కూటమి పార్టీకి, పులివర్తి నానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, పోకల జనార్ధన్, జానకి, బి నరేంద్ర, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న డైరెక్టర్ బోయపాటి శ్రీనివాస్



తిరుమల, మార్చి 02,మనం న్యూస్:సినీ దర్శకుడు బోయపాటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.సోమవారం ఉదయం వారు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్న అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయం వద్ద మీడియాతో మాట్లాడారు.తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉందని, భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు వేగంగా దర్శనభాగ్యం కల్పిస్తున్నారని వివరించారు. త్వరలో తాను చేయబోయే సినిమాకు సంబంధించిన కథ చర్చల దశలో ఉందని, త్వరలో కొత్త సినిమా వివరాలను వెల్లడిస్తానని తెలిపారు.

## శ్రీ మృత్యుంజయ స్వామివారికి ప్రత్యేక పూజలు



శ్రీకాళహస్తి, మార్చి 02,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వరుని ఆలయ ఆవరణంలో గల మృత్యుంజయ స్వామికి సోమవారాన్ని పురస్కరించుకొని వేద పండితులు కరుణ గురుకుల్ ఆధ్వర్యంలో అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామివారిని వీభూది, కుంకుమ, గంధము, నారికేల, జలము,తేనే, పంచామృతాలతో అభిషేకించారు. తదుపరి స్వామి వారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు.స్వామి వారు అత్యంత ఆకర్షితుడై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పుర ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో భక్తుల భద్రత కోసం అక్టోపస్ టీమ్ మాక్ డ్రిల్

▪ అధికారులతో సమన్వయ సమావేశం



శ్రీకాళహస్తి, మార్చి 02, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అక్టోపస్ టీమ్ వారిచే నిర్వహించనున్న మాక్ డ్రిల్‌కు సంబంధించిన సమన్వయ సమావేశం ఈ రోజు ఉదయం 11 గంటలకు దేవస్థాన పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టీ. బాపిరెడ్డి, బి. మధుసూదన్ రెడ్డి, DSP (అక్టోపస్), టీ. గోపిచంద్ (RI, అక్టోపస్), ఎం.ఆర్.సి. నాయక్ (RI, అక్టోపస్), జి. ప్రకాశ్ కుమార్ (CI, శ్రీకాళహస్తి 1 టౌన్ పోలీస్ స్టేషన్), ఆర్. అనిల్‌కుమార్ (తహశీల్దార్, శ్రీకాళహస్తి), వై. నాగేశ్వర్ రెడ్డి (స్టేషన్ ఫైర్ ఆఫీసర్), డా. ఎ. చంద్రశేఖర్ (మెడికల్ ఆఫీసర్), పి. భవానీ ప్రసాద్ (మున్సిపల్ కమిషనర్), ఆలయ CSO టీ. రవి, ఆలయ ఏఈఓ కె. విద్యాసాగర్ రెడ్డి, ఆలయ పర్యవేక్షకుడు సి. నాగభూషణం పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

▪ ₹60,000 నష్టం జరిగినట్లు రైతు పిగిలాం వెంకటయ్య ఆరోపణ



బుచ్చినాయుడుకండ్రిగ, మార్చి 02,మనం న్యూస్: బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని కారణమెట్ట పంచాయతీకి చెందిన మిగిలాం వెంకటయ్య పాడావు ఆదివారం సాయంకాలం విద్యుత్ షాక్తో మృతి చెందింది వివరాలకు వెళితే ఆదివారం ఉదయం పశువులను మేతకు పంట పొలాల్లో కు రైతులు తీసుకువెళ్తారు సాయంకాలం తిరిగి ఇంటికి వచ్చే సమయంలో నెల వాయి పంచాయతీకి చెందిన గంగమ్మ గుడి దగ్గర విద్యుత్ స్టే వైరు తెగి పాడియా మీద పడడంతో పశువు అక్కడికక్కడే మృతి చెందడం జరిగినది. ఈ పసుపు కనీసం 60 నుండి 70 వేల రూపాయలు చేస్తుందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు పసుపు మృతి చెందిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు బస్సు సమర్థత శాఖ అధికారులకు తెలియజేశారు విద్యుత్ శాఖ అధికారులు పశుసంవర్ధక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన పశువులు పంచినామా చేసికేసు నమోదు చేస్తామని అధికారులు తెలియజేశారు కావున పశువును నష్టపోయిన దళిత రైతుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరడమైనది.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న శ్రీకాకుళం ఎమ్మెల్సీ



శ్రీకాళహస్తి,మార్చి02,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని శ్రీకాకుళం ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, వారు కుటుంబ సమేతంగా దర్శనానికి విచ్చేసియున్నారు.ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాల దర్శనం ఏర్పాటు చేయడమైనది.సదరు కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపిర్వో శేఖర్ బాబు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాహుల్ గాంధీ

శ్రీకాళహస్తి, మార్చి 02,మనం న్యూస్,తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా, అనంతగిరి నందు జరిగిన కాంగ్రెస్ పార్టీ (సంఘటన్ సృజన్ అభియాన్) శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి భారతదేశ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.రాహుల్ గాంధీ మాట్లాడుతూ నేడు శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని చూస్తుంటే నాడు బ్రిటిష్ వాళ్లని తరిమేసినటువంటి స్వాతంత్ర్య సమర యోధులు గుర్తుకు వస్తున్నారని రాబోవు ఎన్నికల్లో అదేవిధంగా ప్రతి ఒక్కరూ స్వాతంత్ర సమరయోధుల వలె పోరాడి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, ఇతర జిల్లాల డిసిసి అధ్యక్షులు, నగర అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## శివయ్యను దర్శించుకున్న అడిషనల్ అడ్వకేట్ జనరల్, ఆంధ్రప్రదేశ్



శ్రీకాళహస్తి, మార్చి02,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబాసమేత వాయు లింగేశ్వరుని ఈ.సాంబశివ ప్రతాప్, అడిషనల్ అడ్వకేట్ జనరల్, ఆంధ్రప్రదేశ్ వారు కుటుంబ సమేతంగా దర్శనానికి విచ్చేసి యున్నారు.ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి రాహు కేతు, పూజ అంతరాల దర్శనం ఏర్పాటు చేయడమైనది. సదరు కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపిర్వో రవి పాల్గొన్నారు.

## ఆమెని గుంట పంచాయతీసింగిరిగుంటలో అగ్నిప్రమాదం

- రూ 20 వేలు ఆస్తి నష్టం.



చౌడేపల్లి మార్చి 2 మనం న్యూస్: మండలంలోని ఆమీని గుంట పంచాయతీ సంబంధించిన అగ్నిప్రమాదంలో రూ 20 వేలు ఆస్తి నష్టం జరిగిందని పుంగనూరు అభిమాపక అధికారి సుబ్బరాజు తెలిపారు ఆయన కథనం మేరకు... సింగగిరి గుట్టకు సమీపంలో ఎం ప్రకాష్ కు చెందిన టమోటా చెట్లపై నాటే కట్టెలు పొలం వద్ద ఉన్నాయి అందులో నుంచి మంటలు చెలరేకడంతో చుట్టుపక్కల వారు ఆర్పే ప్రయత్నం చేశారు సమాచారం అందుకున్న పుంగనూరు అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపు చేశారు ఈ మంటలలో కట్టెలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి జుట్టు తిరిగిన వ్యక్తులు ధూమపానం సేవించి మండుతున్న ముక్కలు పడేయడం వల్లనే ఈ ప్రమాదం సంభవించిందని సుబ్బరాజు వివరించారు

## అనధికారికంగా నిర్వహించే చిట్ ఫండ్ పట్ల జాగ్రత్తగా ఉండాలి

- రాళ్ళబూదుగూరు ఎస్సై నరేష్



శాంతిపురం మండలం మార్చి 2 మనం న్యూస్: పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శాంతిపురం మండల గ్రామస్తులకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఐ నరేష్ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో అనధికారికంగా (ఇల్లీగల్గా) పనిచేస్తున్న చిట్ ఫండ్ ఏజెంట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సరైన అనుమతులు లేకుండా చిట్ ఫండ్ వ్యాపారం నిర్వహించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే, ప్రతి చిట్ ఏజెంట్ సంబంధిత అధికారుల నుండి చట్టబద్ధమైన లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలియజేశారు. గ్రామస్తులు తమ డబ్బును పెట్టుబడి పెట్టే ముందు చిట్ నిర్వాహకుల అర్హతలను ధృవీకరించుకోవాలని, అలా కాదని ఎవరైనా చట్ట విరుద్ధంగా ఎవరైనా చీటిలను నడిపినట్లు తెలిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోనడుతాయని హెచ్చరించడమైనది.ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ప్రజలను ఆర్థిక మోసాల నుండి రక్షించడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పలు గ్రామస్థులు పాలొన్నారు.

## రొమ్మాల వెంకటసుబ్బారెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బియ్యపు ఆకర్ష్ రెడ్డి



శ్రీకాళహస్తి రూరల్, మార్చి 02,మనం న్యూస్: శ్రీకాళహస్తి మండలం, అమ్మపాలెం గ్రామానికి చెందిన రొమ్మాల వెంకటసుబ్బారెడ్డి ఆకస్మిక మృతి చెందారు.వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి.నివాళులర్పించిన వారిలో రవీంద్రారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,కందాటి ఈశ్వర్ రెడ్డి, చంద్రారెడ్డి,సుమన్,శివ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన నివాళి...



శ్రీకాళహస్తి, మార్చి 02,మనం న్యూస్:శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్టీసీ కూడలి నందు అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరులకు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ ఇర్ల రాజా ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. అమరవీరుల ఆత్మ శాంతించాలని శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ఫుల్ ఇంట్ల గోపి, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఇర్ల.రాజా, శ్రీకాళహస్తి నియోజవర్గం ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు మన్నేపల్లి ఈశ్వర్, శ్రీకాళహస్తి పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాలూరి వెంకట ముని, శ్రీకాళహస్తి నియోజకవర్గం సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఫార్మసిస్టుల వృత్తి విధానాలపై అవగాహన పెంపొందించుకోండి.



రామచంద్రాపురం: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఫార్మసిస్టుల వృత్తి నిర్వహణ, విధానాలు,బాధ్యతలపై అవగాహన పెంపొందించుకుంటే మంచిదని విశాఖపట్నం శ్రీనివాస రావు ఫార్మసి కళాశాల లోని ఫార్మసిటిక్స్ విభాగం ప్రొఫెసర్ ఆదినారాయణ గోరజానా వివరించారు. మండలంలోని వెంకట్రామాపురంలో ఉన్న సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు ఏఐ యుగంలో ఫార్మసిస్టుల బాధ్యతలు ఏమిటి అన్న అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ఫార్మసిస్టులలో వస్తున్న మార్పులు,ప్రభుత్వ పరంగా ఫార్మాసిస్టులకు గల అవకాశాలను తెలిపారు. విదేశాలలో లైసెన్సింగ్ విధానము, వేతన స్థాయిల పోలికలపై అవగాహన కల్పించారు.. భవిష్యత్తులో కలిగే నైపుణ్యాలపై కీలక విశ్లేషణ అందించారు. అనంతరం ముఖ్యఅతిథిని శాలువతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు, అకాడమిక్ డైరెక్టర్ లక్ష్మయ్య, అధ్యాపకులు,, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు.

- కమిషనర్ ఎన్. మౌర్య.



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.ముని కృష్ణ కమిషనర్ ను కోరారు. మహతి ఆడిటోరియం సమీపంలో త్రాగునీటితో మురుగునీరు కలుస్తున్నాయి చర్యలు తీసుకోవాలని, ఐ ఎస్ మహల్ వెనుకభాగంలో చెత్తకుప్పలు తొలగించాలని, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలని, జయశ్యామ్ థియేటర్ సమీపంలో బహిరంగ మూత్ర విసర్జన అరికట్టాలని, బైరాగి పట్టేడ లో కాలువలు శుభ్రం చేయాలని, ప్రశాంతి నగర్ లో యూడీస్ లీకేజీ అరికట్టాలని, ఫుట్ పాత్ ఆక్రమణలు అరికట్టాలని, రవీంద్ర నగర్ లో త్రాగునీటి సరఫరా చేయాలని, సి ఎస్ ఆర్ కాలనీ లో అనధికారిక నీటి కనెక్షన్ తొలగించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## పద్మనగర్ లేఅవుట్ లో 4 ఎకరాల ప్రభుత్వ స్థలానికి రక్షణ...

- హెచ్చరిక బోర్డు పాతించిన అధికారులు...
- ప్రభుత్వ భూముల జోలికొస్తే కఠిన చర్యలు తప్పవు....
- రేణిగుంట తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరిక....



రేణిగుంట మనం మార్చి2 . రేణిగుంట మండలం కురకాల్వ రెవిన్యూ పరిధిలోని పద్మనగర్ లేఅవుట్ లో సామాజిక అవసరాల కోసం కేటాయించిన 4 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు నిన్న కొందరు వ్యక్తులు ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న రెవిన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించి, ఆక్రమణ యత్నాలను అడ్డుకుంది. రేణిగుంట మండల తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు అధికారులు సదరు స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును పాతారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, లేఅవుట్ లో ప్రజల ఉమ్మడి అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ఆక్రమించడం చట్టరీత్యా నేరమని, అటువంటి ప్రయత్నాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, దీనిని ఎవరైనా అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.



## దేశ ఆర్థిక వ్యవస్థలో వస్త్ర రంగానిది ప్రముఖ పాత్ర.

- కమిషనర్ ఎన్. మౌర్య.

దేశ ఆర్థిక వ్యవస్థలో వస్త్ర రంగం ప్రముఖమైన పాత్ర పోషిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ అనుబంధ టెక్స్టైల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక భీమాస్ హోటల్ నందు నిర్వహించిన "మార్కెట్ ఫర్ టెక్స్టైల్స్ అండ్ క్లాథింగ్ (ఎంసీటీ)" జాతీయ గృహ సర్వే శిక్షణా కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వస్త్ర రంగం వలన ఉద్యోగ, ఉపాధికి ఎక్కువ అవకాశం ఉండన్నారు. ఈ పరిశ్రమల ఉత్పత్తిలో సుమారు 13 శాతం, జీడీపీకి 4 శాతం వంతు ఇస్తోందన్నారు. దేశంలో సుమారు 4.5 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తూ, ఎగుమతుల్లో 12 శాతం వాటా కలిగి ఉందని చెప్పారు. టెక్స్టైల్స్ కమిటీ 1969 నుంచి నిర్వహిస్తున్న "మార్కెట్ ఫర్ టెక్స్టైల్స్ అండ్ క్లాథింగ్ (ఎంసీటీ)" జాతీయ గృహ సర్వే నివేదిక దేశంలో ప్రత్యేకమని తెలిపారు. దేశం వ్యాప్తంగా ఈ సర్వే ద్వారా గృహాల స్థాయిలో వస్త్ర వినియోగంపై వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. ఆదాయ వర్గాలు, పురుషులు, మహిళలు వంటి అంశాల వారీగా వినియోగ ధోరణులను ఈ నివేదిక ద్వారా తెలుస్తుందని తెలిపారు. ఈ సంస్థ 2024లో తొలిసారిగా రీయూజ్, రీసైకిల్ చేసిన వస్త్రాల మార్కెట్ పరిమాణాన్ని కూడా అంచనా వేసినట్లు తెలిపారు. పలు రకాల అంశాలను కూడా సర్వేలో చేర్చుతున్నారని చెప్పారు. దక్షిణ రాష్ట్రాల నుంచి 60 మంది లైజన్ అధికారులు 3,050 ప్యానెల్ గృహాల నుంచి 23 పట్టణాలు, 60 గ్రామీణ కేంద్రాల్లో డేటా సేకరిస్తున్నారని తెలిపారు. ఈ రెండురోజుల శిక్షణ కార్యక్రమం సర్వే చేసేవారికి ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాబార్డ్ సహకారంతో దేశవ్యాప్తంగా సుమారు 150 హ్యాండ్లూమ్, హ్యాండిక్రాఫ్ట్ ఉత్పత్తులకు ఈ శాఖ నమోదు చేసిందని తెలిపారు. వస్త్ర రీసైక్లింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి డేటా అందితే ఆంధ్రప్రదేశ్ టెక్స్టైల్ రంగ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో టెక్స్టైల్ కమిటి సెక్రటరీ కార్తికేయ, డైరెక్టర్ తపన్ కుమార్ రౌత్, అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 5న పి4 జాబ్ మేళా.

- కమిషనర్ ఎన్. మౌర్య.

పి4 కార్యక్రమం లో భాగంగా మార్చి 5న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అనైడేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సంయుక్తంగా జీవకోన లోని విశ్వం స్కూల్ నందు 5వ తేదీ ఉదయం 9గంటల నుండి నిర్వహించనున్నామని తెలిపారు. ఉద్యోగ వివరములు :1. హై స్కూల్ టీచర్ – B.Ed (ప్రాధాన్యత)2. ప్రీ–ప్రైమరీ టీచర్ – ఏదైనా డిగ్రీ3. హాస్టల్ వార్డెన్ — ఏదైనా డిగ్రీ4. పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (PRO) – మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగిన ఏదైనా డిగ్రీ5. ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ – కంప్యూటర్ పరిజ్ఞానం మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగిన ఏదైనా డిగ్రీ6. టెక్నికల్ పోస్టులకు కూడా ఇంటర్వ్యూలు నిర్వహించబడును. అర్హతలు:వయో పరిమితి: 18—35 సంవత్సరాలు. వేతన పరిమితి: రూ.15,000 నుండి రూ.50,000 వరకు నెలకువిద్యార్హత: ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకుముఖ్య సూచనలు:ఉద్యోగం కోరుకునే బంగారు కుటుంబాల (BK) అభ్యర్థులు నవీకరించిన బయోడేటా మరియు సంబంధిత సర్టిఫికేట్లతో హాజరుకావాలి. నమోదు కార్యక్రమం వేదిక వద్ద నిర్వహించబడుతుంది.బంగారు కుటుంబాలకు చెందిన అభ్యర్థులకి ఈ ఉద్యోగ మేళాలో పాల్గొనే అర్హత ఉంటుంది.కావున ఆసక్తి ఉన్న వారు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో తెలిపారు.

## మత్తు మాత్రలు ఇచ్చి బంగారు తాళిబొట్టు చైన్ దొంగతనం చేసిన మహిళ అరెస్ట్.



జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు, శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన వృద్ధ మహిళను లక్ష్యంగా చేసుకుని మత్తు మాత్రలు ఇచ్చి బంగారు తాళిబొట్టు చైన్ దొంగతనం చేసిన మహిళను తిరుమల టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.– 28-01-2020 న ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద వృద్ధ మహిళ (72 సంవత్సరాలు)ను నమ్మబలికి, ఆమెకు టీలో మత్తు మాత్రలు కలిపి ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేసి, ఆమె మెడలో ఉన్న సుమారు 73 గ్రాముల బరువున్న బంగారు తాళిబొట్టు చైన్ను అపహరించిన ఘటనపై తిరుమల–1 టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.– జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణలో కేసును విచారించిన పోలీసులు 02-03-2026 న తిరుమల హెచ్.టి కాంప్లెక్స్ పార్కింగ్ వద్ద నిందితురాలిని అదుపులోకి తీసుకుని విచారించగా, నేరాన్ని ఒప్పుకుంది.– నిందితురాలి వద్ద నుండి:– సుమారు 8.4 గ్రాముల బంగారు చైన్, నిద్ర మాత్రలు — 8, ఒక ఇనుప కట్టర్ పరికరం, ఒక చీర మరియు ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.– నిందితురాలు వల్లి వయస్సు 56, సం" భర్త పేరు: ఎఫ్. బుజ్జిబాబు, జాన్సీ నగర్, గుంటూరు జిల్లా. ప్రస్తుతం ఈస్ట్, తమిళనాడు ప్రాంతంలో తాత్కాలికంగా నివసిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.– ఈ కేసులో నిందితురాలిపై Indian Penal Code Section 379 తో పాటు Indian Penal Code Section 328 కింద కూడా కేసులు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్కు తరలించారు.– భక్తులకు సూచనలు:– తిరుమలకు దర్శనార్థం వచ్చే భక్తులు అపరిచితులు ఇచ్చే ఆహార పదార్థాలు, పానీయాలు లేదా మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించవద్దని పోలీసులు సూచించారు.– అనుమానాస్పద వ్యక్తులు గమనించినట్లయితే వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## కూటమి పార్టీ నేడు అధికారంలో ఉందంటే కార్యకర్తల కష్టమే

మదనపల్లి, మార్చి 2మనం న్యూస్ :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందంటే కేవలం క్రమశిక్షణ కలిగిన కార్య కర్తలు కష్టాలను భరించి, అవమానాలను అధిగమించి, అధికారం కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి పట్టు కొమ్మలుగా ఎదురొడ్డి నిలబడడంతోనే మనం ఈ స్థాయిలో ఉండగలిగామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణంలోని రామ తులసి కళ్యాణ మండపంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సుగవాసి ప్రసాద్ బాబు, ప్రధాన కార్యదర్శి గా పఠాన్ ఖాదర్ ఖాన్ తో పాటు రాజంపేట పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, షాజహాన్ బాషా, రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి, ఇన్చార్జిలు రూపానంద రెడ్డి, జగన్మోహన్ రాజు, చల్లా బాబు, కార్పొరేషన్ ఛైర్మెన్లు, డైరెక్టర్లు, రాష్ట్ర స్థాయి నాయకులు, టిడిపి సీనియర్ మహిళలు, తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపన నుండి స్వర్గీయ సుగవాసి పాలకొండ రాయుడు టీడీపీ కు చేదోడు వాదోడుగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎంపీగా గెలుపొంది పార్టీ పేరు, ప్రతిష్టలు నిలబెట్టి బలమైన నాయకుడిగా పేరు పొందారని,స్వర్గీయ సుగవాసి పాలకొండ రాయుడు కుటుంబాన్ని గుర్తించి సుగవాసి ప్రసాద్ బాబును రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా ప్రకటించడం హర్షనీయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన స్థలంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం

- సంబంధిత ఆస్తికి రికార్డులు తారుమారుపై గతంలో జీరో ఎఫ్ ఐ ఆర్ 41 నోటీస్ తో బయట తిరుగుతున్న అక్రమార్కులు
- ప్రాణాలైనా అర్పిస్తాం అంబేద్కర్ భవనాన్ని సాధిస్తాం

రామకుప్పం మండలం ( మార్చ్3) మనం న్యూస్: సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ ఐఏఎస్ సుమిత్ కుమార్ సంబంధించిన విషయంపై బహుజన సేన వినతి పత్రం అందించడం తోపాటు ప్రజాసంఘాల నాయకులు రామకుప్పం తాసిల్దార్ కౌలేష్ కి ఆర్డిఓ విజయలక్ష్మి కె పిఎం ఉడ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుకి వినతి పత్రాలు సమర్పించారు కొందరు వ్యక్తులు తప్పుడు రిజిస్ట్రేషన్ వేరే నెంబర్ వేసి చేసుకుని ప్రస్తుతం హాస్టల్ స్థలం577/7 లో నిర్మాణాలు సాగిస్తున్నారని ఫిర్యాదు చేశారు రామకుప్పంలో ప్రభుత్వ స్థలాలు కబ్జా కి గురి అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి కొందరైతే ఉన్న భూమి కంటే ఎక్కువగా ఆన్లైన్లో నమోదు చేసుకొని వేరే నెంబర్లో వేసి రిజిస్టర్ చేసుకుంటున్నారు అన్ని సరిగా ఉంటే సరిపోయే లేకపోతే ఎవరైనా లేవదీస్తే కొనుగోలుదారులు నష్టపోయే పరిస్థితి ఉన్నది. రామకుప్పంలో ఒక వ్యక్తి ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే అటువంటి వారికి అండగా ఉండి వారి ఆర్థిక సాయం చేసి వారి నుంచి వడ్డీకి వడ్డీ వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు కొందరైతే వడ్డీలు కట్టలేక ప్రభుత్వ స్థలాలను విధిలేక కబ్జా చేసి అది అమ్మి డబ్బులు చెల్లించాల్సి వస్తున్నది ప్రస్తుతం హాస్టల్ వద్ద ఉన్న స్థలం 1117/3ఏ ఒక వ్యక్తికి రిజిస్టర్ అయినది కానీ అతను నిర్మిస్తున్న స్థలం ప్రభుత్వానికి చెందినది సర్వే నంబర్ 577/7 అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజాసంఘాలు తెలియజేస్తున్నారు అధికారులు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నదిఅని కోరుచున్నారు ఆస్థలంలో గతంలో అంబేద్కర్ బవనం నిర్మించాలని ప్రతిపాదనలు కూడా పంపారు కొంత డబ్బులు కూడా మంజూరు అయినది ఎంపీ నిధుల ద్వారా అది సరిపోకపోవడంతో కాంట్రాక్టరు నిర్మాణం చేపట్టలేదు దానితో ఆ స్థలం ఖాళీగా ఉన్నది మరొక వ్యక్తికి కోర్టులో అనుకూలంగా వచ్చిందని అంటున్నారు అధికారులు దీనిపై పూర్తి విచారణ చేసి నిజానిజాలు వెల్లడించాల్సిన అవసరం ఉన్నది అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన వారిలో రామకుప్పం మండలం జనసేన అధ్యక్షులు హరీష్, బిజెపి అధ్యక్షులు రాణి జనార్దన్ రెడ్డి, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఆంజనేయప్ప జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి రాజసింహా రామకుప్ప మండల బిజెపి





## కార్మిక సమస్యలపై యూనియన్ మెమొరాండం.....

రేణిగుంట మనం మార్చి:వర్క్ షాప్ ను సోమవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవత్సవ సందర్శించారు. సి.ఆర్.ఎస్ చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ శ్రీనివాస్ జీఎం ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం జీఎం సి.ఆర్.ఎస్ పరిధిలోని వివిధ షాపులను సందర్శించి కార్మికుల పనితీరు, కోచ్ ల మరమ్మతుల నాణ్యతపై పరిశీలించారు. కోచ్ లను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిడబ్ల్యూఎం శ్రీనివాస్ కార్మికులు పనులను నాణ్యత పరంగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని జీఎం కి వివరించారు.తదుపరి అడ్మినిస్ట్రేషన్ విభాగానికి విచ్చేసిన జీఎం ని సి.ఆర్.ఎస్ మజ్దూర్ యూనియన్ కార్యవర్గం శాలువాతో సత్కరించి పలు సమస్యలపై మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ సెక్రటరీ కాళహస్తి బాబు, చైర్మన్ సదాశివరెడ్డి జీఎం కి సమస్యలను వివరించారు.వర్క్ షాప్ లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అన్ని షాపులకు ఇన్సెంటివ్ ను 50 శాతం తగ్గకుండా ఇవ్వాలని కోరారు. అలాగే వర్క్ షాప్ లో సరెండరింగ్ పోస్టులను నిలిపివేయాలని, సి.ఆర్.ఎస్ హాస్పిటల్ లో స్పెషలిస్ట్ డాక్టర్లు మరియు రేడియోగ్రాఫర్ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.కోర్ యాక్టివిటీ పనులను ఉద్యోగులకే ఇవ్వాలని, నాన్ కోర్ యాక్టివిటీ పనులను కాంట్రాక్టులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే ఇన్ స్టిట్యూట్ మరియు రైలు కళ్యాణ్ కోసం కొత్త భవనాలు నిర్మించాలని, శిథిలావస్థలో ఉన్న రైల్వే క్వార్టర్లను తొలగించి కొత్తవాటిని నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నాణ్యమైన వైద్యం అందించేందుకు మెరుగైన హాస్పిటల్ కు రిఫరల్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఎస్ మజ్దూర్ యూనియన్ సెక్రటరీ కాళహస్తి బాబు, చైర్మన్ సదాశివరెడ్డి, ట్రెజరర్ మునికుమార్, హెన్రీ పాల్, మునిరాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## డి.పి. కండ్రిగలో రీ-సర్వే పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ...

- రైతులకు భూ హక్కు పత్రాలు అందజేత....

రేణిగుంట మనం మార్చి 2:రేణిగుంట మండలంలో ముగిసిన రీ–సర్వేరేణిగుంట మండలం, డి.పి. కండ్రిగ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ–సర్వే ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఈ సర్వే అనంతరం భూమి హక్కులకు సంబంధించి సిద్ధం చేసిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను సోమవారం గ్రామంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రీ–సర్వే డిప్యూటీ తహసీల్దార్ దిలీప్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారమే లక్ష్యంగా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ రీ–సర్వే నిర్వహించినట్లు తెలిపారు. హద్దుల విషయంలో ఎటువంటి తప్పులు లేకుండా రికార్డులను పక్కాగా రూపొందించామని, దీనివల్ల రైతులకు తమ భూమిపై పూర్తి భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. విఆర్వో బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా కొత్త పాస్ పుస్తకాలు అందడం పట్ల గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



## ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మదనపల్లె మార్చి 02,మనం న్యూస్.ప్రస్తుత కాలంలో మానవాళి ఎదుర్కొంటున్న ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు ఎంతో ఖర్చుతో కూడిన ఆరోగ్య ఖర్చులు బాగా ఉన్నవారు సైతం వెలకట్టలేని అనారోగ్య పరిస్థితులు నేడు సమాజంలో ఎదుర్కొంటున్న కీలక పరిణామాలు... ఇది ఇలా ఉంటే ఎవరు లేని వృద్ధులు, ఆశ్రమ వాసులకు, తమ వంతు సహాయంగా ఉండాలని శ్రీ హోమియోకేర్ వారు ధాత్రి ఫౌండేషన్ వారి కోరిక మేరకు ముందుకు వచ్చారు. స్థానిక మదనపల్లె నాదెండ్ల నారప్ప వీధికి చెందిన శ్రీ హోమియోకేర్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ధాత్రి నిలయం నందు నిర్వహించారు . ఇక్కడ నివసిస్తున్న 35 మంది వృద్ధులకు ఆరోగ్య సమస్యలను పరిక్షించి... మందులను అందజేశారు. అనారోగ్య సమస్యలను పూర్తిగా నయం చేయడమే ధ్యేయంగా... తగు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ... నాదెండ్ల నారప్ప వీధి నందు శ్రీ హోమియో కేర్ హాస్పిటల్ ప్రారంభించి ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని హోమియో చికిత్స ను అందిస్తున్నారు... ఈ కార్యక్రమంలో Dr. జయశ్రీ BHMS,DNHE, Dr. అర్చన BHMS, శ్రీ హోమియో కేర్ ద్వారా ఇంత మంచి కార్యక్రమాన్ని అందిస్తున్నందుకు ధాత్రి నిలయం అధ్యక్షురాలుDr. స్వాతి చక్రపాణి శ్రీ హోమియో కేర్ వారిని అభినందించారు... ఈ కార్యక్రమంలో 35 మంది ఆనంద నిలయం వృద్ధులు, ధాత్రి స్టాఫ్, ఇంచార్జ్ చక్రపాణి మరియు కొంతమంది బికేపల్లివాసులు పాల్గొన్నారు

## క్రాకర్స్ గోడౌన్లపై అధికారుల మెరుపు దాడులు.....

- నిబంధనలకు విరుద్ధంగా బాణసంచా విక్రయాలు....
- భద్రతా నియమాలు పాటించని మూడు బాణసంచా కేంద్రాలు సీజ్..





రేణిగుంట మనం మార్చి 2: రేణిగుంట మండలం గురవరాజుపల్లి గ్రామంలోని బాణసంచా దుకాణాలు, గోదాములను అధికారులు సోమవారం తనిఖీ చేశారు. అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువాన్షి ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో భద్రతా నియమాలను పాటించని తుకివాకంలోని రెండు షాపులను, ఒక గోదామును అధికారులు సీజ్ చేశారు. 2008 పేలుడు పదార్థాల నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

ఈ తనిఖీల్లో తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, ఫైర్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, రేణిగుంట సీఐ జయ చంద్ర, ఎస్సై ధర్మారెడ్డి, రెవెన్యూ అధికారి దిలీప్, వీఆర్వో శంకర్ తదితరులు పాల్గొన్నారు. షాపుల్లో మంటలు ఆర్పే పరికరాలు ఉన్నాయా లేదా అని అధికారులు పరిశీలించారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని యజమానులను హెచ్చరించారు

# వైభవంగా ఖదిరి పౌర్ణమి వేడుకలు

సోమల మార్చి 02 మనం న్యూస్ సోమల మండలంలో ఖదిరి పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరికిపెంట పంచాయతీలోని నడింపల్లి ఎమ్మే వారి పల్లి కాపల్లి ఎర్ర నాగలవారిపల్లెలో వెలిసిన ఖదిరి నరసింహ స్వామి ఆలయాలు పెద్ద ఉప్పరపల్లి లో వెలసిన శ్రీ నరసింహస్వామి ఆలయాలలో పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. అలాగే సదుం గార్గేయ నది ఒడ్డున వెలసిన అరుణాచల ఈశ్వర స్వామి ఆలయంలో కూడా పౌర్ణమి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూల విరాట్టు లను పంచామృతాలతో అభిషేకించి రంగురంగుల పూలతో అలంకరించారు. అనంతరం మహా మంగళహారతి సమర్పించారు. ఆలయాల వద్ద అన్నదానాలు ఏర్పాటు చేశారు. పౌర్ణమి పూజలు జరిగిన ప్రతి ఆలయం వద్ద భక్తుల తాకిడి నెలకొన్నది. అలాగే ఈ నడింపల్లి మరియు ఎమ్మే వారి పల్లెలో నిర్మించిన చాందిని బండ్ల ప్రదర్శన అకట్టు కున్నాయి. స్వామి వారి ఆలయాల వరకు ఊరేగింపు చేశారు. జాతర నిర్వహించిన గ్రామాలలో రాజకీయ నాయకులు మరియు బంధువుల తాకిడి నెలకొన్నది.





## గురవరాజుపల్లిలోని 'క్రాకర్స్ మార్ట్'లో అధికారుల తనిఖీ....

- రేణిగుంటలో సేఫ్టీ మిషనరీని తనిఖీ చేసిన పోలీస్, ఫైర్, రెవెన్యూ అధికారులు....




రేణిగుంట మనం మార్చి2 : రేణిగుంట మండల పరిధిలోని గుర వ రాజుప ల్లి గ్రామంలో ఉన్న 'క్రాకర్స్ మార్ట్' బాణసంచా కేంద్రాన్ని సోమవారం వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో ఏర్పాటు చేసిన సేఫ్టీ మిషనరీ (భద్రతా యంత్రాలు), అగ్నిమాపక నివారణ చర్యలను అధికారులు నిశితంగా పరిశీలించారు. వేసవి కాలం మరియు భద్రతా దృష్ట్యా ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై యాజమాన్యానికి పలు సూచనలు చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఫైర్ డిపార్ట్ మెంట్ ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, రేణిగుంట సీఐ జై చంద్ర , ఎస్ఐ ధర్మారెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు రెవెన్యూ డిపార్ట్ మెంట్ నుంచి ఆర్ .ఎస్.డి.టి. దిలీప్, గురవరాజుపల్లి వీఆర్వో టి. శంకరయ్య తదితరులు పాల్గొని భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని జాగ్రత్తలు పాటించాలని, ఏమరపాటుగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## సొత్రియం భూముల ఆక్రమణ అరికట్టాలని వి కే ఆర్ వై కాలనీ గిరిజనులకు రక్షణవరదయ్యపాలెం కల్పించాలని. చిన్ని రాజ్ డిమాండ్

- సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి.




వరదయ్యపాలెం, మార్చి 02,మనం న్యూస్: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలం లోని వెన్నెల కంటే రాఘవయ్య గిరిజన కాలనీ వాసులు సోత్రం భూములు దురాక్రమ ఆపాలని గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములు ఇళ్ల స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని. అడిగినందుకు వీకేఆర్వై గిరిజన కాలనీ పై రాత్రికి రాత్రులలో వచ్చి భయపెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్న వారి నుండి రక్షణ కల్పించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరదయ్యపాలెం తాసిల్దార్ ఆఫీస్ ను భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులు ముట్టడించడం జరిగింది.ఆ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కమిటీ కార్యదర్శి అంబాకం చిన్ని రాజు మాట్లాడుతూ. 35 సంవత్సరాల క్రితం జాయింట్ కలెక్టర్ గా రామచంద్రారెడ్డి ఉన్న సందర్భంలో గిరిజనుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వెన్నెల కంటి రాఘవయ్య స్ఫూర్తిగా గిరిజనులందరినీ ఒక్క దగ్గరకు చేర్చి రాష్ట్ర ప్రభుత్వము నుండి ప్రత్యేక అనుమతులు తీసుకునే ఐఏఎస్ అధికారిగా తనకున్న అధికారాలను ఉపయోగించి వరదయ్యపాలెం మండలం పాదిరి కుప్పంలోని క్షత్రియ భూములలో ఇళ్ల పట్టాలు సాగుభూములు ఇవ్వడం జరిగింది.గిరిజనులకు ఇచ్చిన భూముల పక్కనే హీరో మోటార్స్ అపోలో టైర్స్ లాంటి భారీ పరిశ్రమలు రావడం ఆ భూములకు విపరీతమైన విలువలు పెరగడం తో కొంతమంది రాజకీయ నాయకులు డబ్బులు ఉన్న పెత్తందారులు ఆ భూములపై కన్నేసి గిరిజనుల యొక్క సామాజిక సాంఘిక చదువు లేని వెలుగుబడుతనాన్ని ఆసరాగా చేసుకుని భయాన్నో నయానో ఆ భూములను కాజేసి అందులో పెద్ద పెద్ద అపార్ట్మెంట్లు పెద్ద పెద్ద భవనాలు నిర్మించడం జరుగుతున్నది. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా 20 సంవత్సరాల నుంచి తట్టంగం జరుగుతా ఉంది ఉందని చిన్ని రాజు తెలియజేశారు. అదే కాకుండా గిరిజనులు సాగు చేసు కొంటున్న భూమిని భూమిని రెవెన్యూ అధికారులు సాగు చేయకూడదని గిరిజనులు నా భూమిలో నుంచి వెళ్లగొట్టడం జరుగుతూ ఉన్నది. అదే సమయంలో ఆ భూములలో డబ్బు రాజకీయ పలుకుబడి రౌడీయిజం చేయగలిగిన శక్తి ఉన్నవాళ్లు ఆ భూములను రాత్రికి రాత్రి ఆక్రమించుకొని కట్టడాలు కడుతూ ఉన్న భూమి చుట్టూ ఫెన్సింగ్ వేస్తున్న రెవెన్యూ అధికారులు ఏం మాత్రం పట్టించుకోకుండా అవినీతికి పాల్పడి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని చిన్ని రాజు ఆరోపించారు గిరిజనులకు రక్షణ కల్పించవలసిన రెవెన్యూ అధికారులే గిరిజనులు బెదిరించడం గిరిజనులు భూములు అమ్ముతున్నారని ఆరోపణలు చేయడం చాలా విడూరంగా ఉందని రెవెన్యూ సిబ్బంది వీఆర్వో. వీఆర్ఏ చోత్రియ భూములను స్థాని ఇతరులకు లీజులు తీస్తూ పుచ్చకాయలు పండిస్తున్నది అందరికీ తెలిసిన విషయమేనని దీనిని ఏమాత్రం తాసిల్దార్ స్థాయి రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా భూములను కబ్జా చేస్తున్న తమ సిబ్బందికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు.

వికేఆర్వై గిరిజనులు మాట్లాడుతూ రాత్రులలో మూడు నాలుగు కార్లలో వచ్చి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ క్షత్రియ భూములలో మట్లు మట్టితో పెన్షన్ చేస్తూ ఇదేమని అడిగిన గిరిజన యువకులను కొట్టడానికి పూనుకుంటూ రాత్రిపూట వీరంగం సృష్టిస్తున్నారని వారి నుండి మమ్మల్ని కాపాడాలని గిరిజనులమైన మా ఇళ్ల పట్టాలు మీరు సాగు చేసుకున్న భూములను కాపాడాలని గిరిజనులు ఒక సందర్భంలో తెలియజేశారు. తాసిల్దార్ ఆఫీస్ లో తాసిల్దార్ లేకుండా మా బాధలను ఎవరు పట్టించుకుంటారని గిరిజనులకు సందర్భంలో ఆఫీసు లోపలికి చొరబడి నినాదాలు చేశారు ఆఫీస్ సిబ్బంది విజయవాడలో ఉన్న తాసిల్దార్ తో సెల్ ఫోన్ లో మాట్లాడించి నేను వచ్చి మీ సమస్యను పరిష్కారం చేస్తానని చెప్పి ఫోన్ ద్వారా తెలియజేయడంతో కార్యక్రమాన్ని విరమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బుర్ర చంద్రశేఖర్ పొన్నేరి బాల గురునాథం కృష్ణమూర్తి ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి చంద్ర ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి ధనుంజయులు శెట్టి గిరిజన సంఘం నాయకులు చెల్లమ్మ రమేష్ గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా గుడిమల్లం పరశురామేశ్వరుని దర్శించుకున్న బోయపాటి శ్రీను...

- కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు....
- మహా కుంభాభిషేకం' ఆహ్వానం...డిమల్లం క్షేత్రంలో వేద ఆశీర్వచనం..



రేణిగుంట మనం మార్చి 2:తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని గుడిమల్లంలో వెలిసిన శ్రీ ఆనంద వల్లి సమేత శ్రీ పరుశురామేశ్వరాలయనికి సోమవారం టాలీవుడ్ మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను తన కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేశారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ చైర్మన్ గిరినాయుడు సాదర స్వాగతం పలికారు. అనంతరం బోయపాటి శ్రీను కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదము అందజేశారు. ఏప్రిల్ నెల ఏప్రిల్ 19 నుండి 23 వరకు ఆలయంలో అత్యంత వైభవంగా జరగనున్న మహా కుంభాభిషేకం గురించి బోయపాటికి వివరించి ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వంశీకృష్ణ శర్మ, పవన్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.